## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా  పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప దుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పనికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును

పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష  నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310     Postal Concession: R&D/
RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి : 7     సంచిక:8     హైదరాబాద్     అక్టోబర్ 2008     పేజీలు: 40
Please visit : www.srimeherbaba.com     వార్షిక సభ్యత్వం : రూ. 100/-



# జూబ్లిహిల్సు సెంటర్ 22వ వార్షికోత్సవం

హైదరాబాద్‌లోని జూబ్లి బాబా సెంటర్ 22వ వార్షికోత్సవం నవంబరు 14న ఉ॥9 గంటల నుంచి 4 గంటల వరకూ ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ రాజేంద్రమెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక గోష్ఠులు, భజనలు, నాటికల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు శ్రీ రాజేంద్ర మెహెర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబా ప్రేమికులు, హైదరాబాద్ చుట్టు ప్రక్కల జిల్లాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.

# విజయవాడలో మెహెర్ ప్రేమిక సహవాస్

విజయవాడలోని స్థానిక తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో 2.11.08 ఆదివారం సా॥ 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అవతార్ మెహెర్‌బాబా ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు డా॥ ఇ.ఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ రమేష్ ఛద (బెంగుళూర్), శ్రీ డి.శ్రీనివాసరావు (శ్రీకాకుళం) మెహెర్ సంగీత విభావరి, శ్రీ బి. రామకృష్ణయ్య (హైదరాబాద్) అవతారుని గురించి ప్రసంగించనున్నారని తెలిపారు.

మెహెర్‌బాబా ప్రేమికులు కీ॥శే॥ ఇ.లక్ష్మీనాధరావు (రిటైర్డ్ ప్రిన్సిపాల్), 1962 నవంబరులో ప్రాక్ పశ్చిమ సమావేశంలో ప్రియతమ మెహెర్‌బాబాను దర్శించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ప్రేమిక సహవాస్‌ను విజయవాడలో ఏర్పాటు చేసినట్లు ఆయన కుమారుడు డా॥ ప్రభాకర్ తెలిపారు.

# విజయనగరం సెంటర్ 28వ వార్షికోత్సవం

విజయనగరం సెంటర్ 28వ వార్షికోత్సవం 26.10.08 ఆదివారం ఉ॥ 8 నుంచి జరుపుకుంటున్నట్లు శ్రీ సి.వై.చింతామణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైదరాబాద్ ప్రేమికులు శ్రీ కె.ఎ.కె.ప్రసాద్, శ్రీమతి శారద, కార్యక్రమ అధ్యక్షులుగా శ్రీ.ఎన్.వి.ఎస్.సత్యనారాయణ, ఉపన్యాసకులుగా శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ దీవిసుబ్బారావు ప్రభృతులు హాజరవుతున్నారు. మెహెర్‌బాషబా ఉర్దూలో రాసిన ఘజల్సు కొన్నింటిని తెలుగులో "ధూళిగా మార్చే ప్రేమ పదం" పేరున శ్రీ దీవి సుబ్బారావు అనువదించి, ప్రచురించారు. విజయనగరం బాబా ప్రేమికులు శ్రీ సి.హెచ్.అఘోరపతి ఈ పుస్తక ప్రతులను లాంఛనంగా ఆవిష్కరిస్తారని శ్రీ చింతామణి తెలిపారు. బాబా ప్రేమికులు అందరూ హాజరుకావల్సిందిగా ఆయన కోరారు.





# మెహెర్ సందేశం

**మీ హృదయంలో ఈ రెండు మాటలు పదిలంగా దాచుకో**

***1. భగవంతుడు ఒక్కటే సత్యం. మిగిలినది అంతా అవాస్తవం.***

***2. భగవంతుడ్ని ప్రేమించడం మినహా మరేమి అక్కర్లేదు.***

**- మెహెర్‌బాబా**

**Inscribe these two words in your heart**

**1. Nothing is real but God**

**2. Nothing matters but love for God.**

**- Meher Baba**

గౌరవ సంపాదకులు

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

వ్యవస్థాపకులు:

**దశిక ప్రసాదరావు**

040-65699611

040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...

| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. యం.ఆర్.ధాకే ఫాల్కర్ | 6-10 |
| 3. మా మాటలు | 11 |
| 4. మంచీ- చెడులు | 12-15 |
| 5. ఆంధ్రుల అతిథి గృహం | 16-19 |
| 6. లార్డ్ మెహెర్ | 20-29 |
| 7. జూబ్లీ సహవాస్ | 30-34 |
| 8. ప్రేమ కానుకలు | 35 |
| 9. కరుణ భాందవ | 36 |
| 10.మా మాటలు | 37 |
| 11. జీవిత సభ్యులు | 38 |

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

# రాజమండ్రి కేంద్రం ప్రారంభోత్సవం



పావన గోదావరి నదీతీరాన రెండు అంతస్థుల్లో ఎంతో అందంగా నిర్మించిన రాజమండ్రి అవతార్ మెహెర్‌బాబా కేంద్రాన్ని స్థలదాత, శ్రీ ముక్కు లక్ష్మీనారాయణ నవంబరు 30, ఉదయం 9 గంటలకు లాంఛనంగా ప్రారంభించి బాబా ప్రేమికులకు అంకితమిస్తున్నారని కార్యదర్శి శ్రీ కె.మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా ప్రత్యేక సహవాస్, నగర సంకీర్తన, భజనలు, గోష్ఠి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా కార్యనిర్వాహకులుకోరుతున్నారు.

## అనంతపురం సెంటర్ సహవాస్

అక్టోబర్ 24 ఉ.7 గంటలనుండి అనంతపురం సెంటర్‌ను అక్టోబర్ 24, ఉదయం 7 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు శ్రీ రాం కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ పి.ఎస్.కె.శర్మ, (హైదరాబాద్), శ్రీ మల్లిక్ బృందం (కాకినాడ) విచ్చేస్తున్నారు. బాబా ప్రవచనాలు, అవతారుని సందేశాలపై ప్రసంగాలతో పాటు, సాయంత్రం 4 గంటలకు నగర సంకీర్తన అనంతరం మల్లిక బృందంచే బాబా భజనలు ఏర్పాటు చేశామని బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీరాం కుమార్ కోరారు. (94405-56966).





సంపాదకీయం

# సాధన

మీరు మెహెర్‌బాబా ప్రార్థనలు చేస్తారా?

బాబాని ఏమివ్వమని కోరుకుంటారు ??

ప్రార్థనా సమయంలో మీకైమైనా ఆలోచనలు వస్తాయా ??

ఇత్యాది ప్రశ్నలు ఒక యువకుడ్ని భావూ ప్రశ్నించారు. ఇటీవల మెహెరాబాద్‌లో భావూ తన ప్రసంగం మొదలెట్టే ముందు ఆతనితో ఆయన అన్న మాటలవి!!

ఆ యువకుడు కూడా ముందుగా ప్రార్థన చేసేటప్పుడు ఎలాంటి ఆలోచనలు రావన్నట్లు జవాబిచ్చినా- ఆ పిదప భావూ మాటలతో ఏకీభవిస్తూ 'నిజమేనని ఒప్పుకున్నాడు.

ఇంతకాలంగా బాబా సేవలోవున్నా నా మనస్సూ అదుపులోవుండదని భావూ- ఆ యువకుడ్ని సముదాయించారు. మనస్సును నియంత్రించడం అంత సుభంకాదని మెహెర్‌బాబా పలు సందర్భాల్లో చెప్పారని భావూ అన్నారు.

ఐతే, అందుకు విచారించాల్సిన అవసరం ఏమీలేదని బాబా స్పష్టం చేశారన్నారు. ప్రార్థనా సమయంలో, క్షణకాలం ధ్యానంలో వున్నప్పుడు మనస్సు పరి పరి విధాల పరిభ్రమిస్తున్నా మీరేం బాధపడొద్దన్నారు బాబా.

ఇందుకు పరిష్కారమార్గం చూపిస్తూ బాబా ఇలా అన్నారు.

దోమలు ఎక్కువగా ఉంటే ఏం చేస్తాం?

అవి కుట్టకుండా, వాటిబారిన పడకుండా ఉండేలా దోమతెర వేసుకుంటాం- దోమల రాగం బయట్నుంచి ఎంతగా వినపడుతున్నా దోమతెర లోపల క్షేమంగా ఉంటాం.

అలాగే- మనస్సు తోకలేని పిట్టలా ఎటు పరిగెత్తినా- మీరు నిశ్చలంగా ఉండడి, నా నామస్మరణ నిరంతరం స్మరించండి!! నా నామం మనస్సును అదుపాజ్ఞలలో వుంచుతుందన్నారు మెహెర్‌బాబా.

**సాధకమున బనులు సమకూరు ధరలోన... ....కదా.. ....**

# ధాకేజీ జీవిత సంగ్రహం నుంచి

**హజ్రత్ బాబాజాన్ స్కూలు గురించి మరిన్ని విశేషాలు**

## 'టీ కప్పులో తుఫాను'



భోజన సమయంలో ప్రతి విద్యార్థి ప్లేటులో బాబానే స్వయంగా భోజనం వడ్డించేవారు. వండిన భోజన పదార్థాలన్నీ బాబా కూర్చున్న కుర్చీ దగ్గరగా ఉంచుతారు. ముందుగా అన్ని భక్ష్యాలూ బాబా కొద్దిగా రుచి చూశేవారు. బాగా రుచికరంగానూ– అన్ని విధాల బాగుందని తనకు నచ్చితేనే– పిల్లలకు వారి ప్లేట్లలో వడ్డించేందుకు బాబా ఉపక్రమించేవారు.

ఒక రోజున లంచ్ టైంలో మెహెర్‌బాబా పిల్లలందరికీ వారి ప్లేట్లలో వడ్డించేందుకు సిద్ధమయ్యారు. పెద్ద డెగిషాలో వున్న అన్నం మెతుకుల్ని తన చేతివేళ్ళతో పరిశీలించి బాగా పలుకుందని– కొంత భాగం అన్నం ఉడకలేదని ప్రకటించారు. దీంతో ఆయనకు చాలా కోపం వచ్చింది.

తానిక మెహెరాబాద్‌లో ఉండదలచుకోలేదని ప్రకటించారు.

స్కూలు మరెవరికైనా అప్పగిస్తానన్నారు.

ఈ తిండి తింటే పిల్లల ఆరోగ్యం చెడిపోతుంది. ఆ తర్వాత వారి తల్లితండ్రులు వాళ్ళను ఇక్కడ్నుంచి తీసుకెళ్ళిపోతారని బాబా అన్నారు.

ఈ మాటలనేసి, కోపంతో – వడివడిగా మెహెరాబాద్ నుంచి సుమారు ఒక మైలు దూరం నడుచుకుంటూ వెళ్ళి చిన్న రాతికొండ ప్రక్కనుంచి వెళ్తున్న "నల్లకాలువ" దగ్గర కూర్చున్నారు.

బాబావారి శిష్యులందరూ ఆయన వెనక్కాతలే పరుగులు తీశారు.





క్షమించమని ప్రాధేయపడ్డారు. బాబా ఏ మాత్రం మెత్తపడలేదు.

అప్పుడు నేనేం చేశానంటే స్కూలు పిల్లలందర్నీ నాలుగు వరుసల్లో బాబా ఎదుట అర్ధచంద్రాకారంలో నిలుచోపెట్టాను.

వారిలో కొంతమంది– తప్పయిపోయింది– క్షమించమని వేడుకున్నారు. తిరిగి మెహెరాబాద్ రావాలని ప్రాధేయపడ్డారు. జరిగిన దాన్ని క్షమించాలని వేడుకున్నారు.

ఆ తర్వాత స్కూలు విద్యార్థులు, బాబా శిష్యులు అందరూ బిగ్గరగా బాబాకు ఆరతి పాట పాడారు. అందరూ ఏకకంఠంతో 'క్షమించమని' తిరిగి వేడుకునేలా చేశాను.

ఆ ఉడకని అన్నం ప్రక్కనబెట్టి– తిరిగి అన్నం వండిస్తున్నామని– తిరిగి ఇలాగ జరగదని– మెహెరాబాద్‌కు తిరిగి రావాలని కోరాను.

సద్గురు మెహెర్‌బాబాకీ జై– అని బాబాకు జయజయధ్వానాలు స్కూలు విద్యార్థులు చేస్తుండగా బాబా మెహెరాబాద్‌లోని డైనింగ్ హాలుకు తిరిగి వచ్చారు. మీరు నా ఆదేశాలు తు.చ.తప్పక పాటించాలి, వాటిని సంపూర్ణంగా అమలు చేయ్యాలి. లేని పక్షంలో, నన్ను కాదని, ఇక్కడ్నుంచి తక్షణం వెళ్ళిపోవడమే మంచిది అని బాబా స్పష్టం చేశారు.

ఇలా బాబా తానిచ్చిన ఆదేశాలు తు.చ.తప్పక పాటించాలని ఆశించేవారు. ఆనాటి 'టీ కప్పులో ఎగిసిన తుఫాను' అంతటితో ముగిసింది.

## హజ్రత్ బాబాజాన్ స్కూలు– ప్రిన్సిపాల్

హజ్రత్ బాబాజాన్ స్కూలు, మెహెరాబాద్, ముంబాయి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఆమోదం లభించదన్న సంగతి పాఠకులకు గుర్తుంటుంది.

ఐతే, ఒక రోజున ముంబాయి విశ్వవిద్యాలయ అధికారులు బాబా నిర్వహిస్తున్న స్కూలు తనిఖీకై వచ్చారు. స్కూలు నిర్వహణ పట్ల విశ్వవిద్యాలయ అధికారులు సంతృప్తి వ్యక్తపరిచారు. అయితే, నిబంధనల మేరకు స్కూలుకు ప్రిన్స్‌పాల్, వైస్–ప్రిన్స్‌పాల్ నియామకం జరగాలని సూచించారు. ఆ మేరకు మెహెర్‌బాబా స్కూలు కమిటీని సమావేశపరిచారు.

ఆ పిదప నన్నేమో స్కూలు ప్రిన్స్‌పాల్‌గాను, దాదా ఛాంజీని అనే టీచర్‌ని వైస్–ప్రిన్స్‌పాల్‌గా 1927 జూన్ నుండి నియమిస్తున్నట్లు ప్రకటించారు. మాదిరిగా

నేను టీచర్ స్థాయి నుంచి ప్రిన్స్‌పాల్‌గా పదోన్నతి బాబా సమక్షంలో పొందాను.

# టీచర్‌కు పెద్ద శిక్ష

మెహెరాబాద్‌లో నిర్వహిస్తున్న హజ్రత్ బాబా జాన్ స్కూల్లో ధారళమైన వెలుతురు-గాలి వచ్చేలా ప్రశాంతవాతావరణంలో వుంది.

ప్రతి టీచరుకు ఒక టేబుల్- కుర్చీ- బ్లాక్ బోర్డు ఏర్పాటు చక్కగా ఉన్నాయి.

విద్యార్థుల కోసం బెంచీలున్నాయి. బాబా ఆదేశాలు ఏమంటే, విద్యార్థులు అల్లరి చేసినా వాళ్ళని టీచర్లు నేరుగా దండించకూడదు.

టీచర్లు విద్యార్థుల్ని తాకరాదన్నది బాబావారి కఠిన ఆదేశాలు.

ఒక వేళ, విద్యార్థి అల్లరి పనులు చేస్తే, అలాంటి విద్యార్థి పలక మీద ఫిర్యాదు రాసి, ప్రిన్స్‌పాల్ దగ్గరకు పంపాలి. ప్రిన్స్‌పాల్ ఒక్కనికే- విద్యార్థుల్ని దండించే - శిక్షించే అధికారం వుంది.

ఒకరోజున ఏమయిందంటే, స్కూల్లో టీచరు పాఠం యథాప్రకారం చెబుతున్నారు. అయితే, ఆతని వీపు పైభాగాన, మెడ క్రింద, ఏదో ఒక పురుగు తిరుగుతూ ఆయన పాఠం చెప్పనీయడంలేదు. ఇబ్బంది పెడ్తోంది. ఆ పురుగు ఎక్కడుందో గుర్తుపట్టలేక టీచరు ఇబ్బంది పడ్తుంటే, ఎదురుగా వున్న స్టూడెంట్స్ పంతులుగారి ఇబ్బంది గమనించి, ఆయన వున్న చోటకు వచ్చి, ఆ మెడ క్రింద చొక్కా కాలర్ క్రింద వున్న పురుగును పట్టి బయటకు వదిలారు.

ఆ తర్వాత పంతులుగారు ప్రశాంతంగా పాఠాలు చెప్పడం కొనసాగించారు.

బాబాకి ఈ విషయం తెలిసి- టీచర్‌ని తన వద్దకు పిలిపించారు. ఇలాంటి మరికొన్ని ఫిర్యాదులు కూడా ఈ టీచరుకు సంబందించివున్నాయి.

నీ మెడమీద పురుగుతీయడానికి విద్యార్థుల్ని ఎందుకు ఉపయోగించావ్- అని బాబా ఆ టీచర్‌ని ప్రశ్నించారు. చీవాట్లు పెట్టారు. ఈ పిల్లల్ని వాళ్ళ తల్లితండ్రులు విద్యాబుద్ధులు నేర్పించమని ఇక్కడకు పంపారని గుర్తుంచుకోవాలని మందలించారు. నీవేమో నీ సొంత పనులకు వాళ్ళని ఉపయోగిస్తున్నావ్ అన్నారు. స్కూలు టీచర్‌గా పనిచేయడానికి నీకు ఎలాంటి అర్హత లేదన్నారు.

అంతేకాదు, ఒక నెల జీతం ముందుగానే చేతికందించి, ఇక చిత్తగించమన్నారు.

ఇది ఆ టీచర్‌కి చాలా పెద్ద **శిక్ష** బాబా అని నేను చొరవ తీసుకున్నాను.

కానీ అతను టీచరుగా తన స్కూల్లో- పనికిరాడని కొట్టిపారేశారు.

ప్రతి ఉపాధ్యాయుడు తమ విధుల పట్ల క్రమశిక్షణతో వుండాలని మెహెర్‌బాబా హితవు చెప్పేవారు.





# దళిత విద్యార్థులకు స్నానం

హజ్రత్ బాబాజాన్ స్కూల్లో బాబా స్వయంగా దళిత విద్యార్థులకు స్నానం చేయించే వారు. ఆ రోజుల్లో దళితులను అంటరానివారిగా, అస్పృశ్యులుగా పరిగణించే వారు. దళిత విద్యార్థులకు బాబా ఒక రోజున స్నానం చేయిస్తున్నారు.

బాబా దర్శనార్థం- ఎక్కడ్నుంచో ఒక గొప్ప ఆగమ శాస్త్ర పండితుడు వంటి వారు వచ్చారు.

పండితులు దళితులను తాకరు సరికదా, ఒక వేళ అదే తటస్థపడితే తిరిగి ఒంటినిండా స్నానం చేసి తీరాల్సిందే. ఆనాటి పరిస్థితులవి.

ఐతే, ఆ వచ్చిన పండితునితో,

**"బాబా దర్శనం కావాలంటే ముందుగా దళిత విద్యార్థికి ఒకరికి నిండారా స్నానం చేయించాలని బాబా షరతు పెట్టారని"** - ఆతనికి కబురు పంపారు.

ప్రస్తుతం బాబా పేద దళిత ఆశ్రమ విద్యార్థులకు స్నానం చేయిస్తున్నారని తెలిపారు.

ఆశ్చర్యమేమంటే, ఆ వచ్చిన పండితుడు దళిత విద్యార్థికి స్నానం చేయించడానికి తన అంగీకారం తెలిపాడు. దాంతో ఆతడ్ని లోనికి అనుమతించారు.

ఆ పండితుడు పేద విద్యార్థులకు స్నానం చేయించాడు.

ముక్కు రంధ్రాల్లోంచి - ఆ చీముడ్ని కూడా తీసి శుభ్రం చేయమన్నారు. స్నానమయ్యాక టర్కిష్ టవల్‌తో శుభ్రంగా తుడవమన్నారు.

ఆ పండితుడు బాబా చెప్పినట్లు అన్నీ చేశాడు. బాబా ఎంతగానో ఆనందించారు.

పండితుడ్ని ఆశీర్వదించారు.

బాబా పాదాలకు ప్రణమిల్లి, నీటితో బాబా పాదాలు కడిగి, తన తలపై జల్లుకున్నాడా పండితుడు. ఈ తంతు అంతా నా కళ్ళెదుట జరిగింది. నేను చలించిపోయాను.

సద్గురు మెహెర్‌బాబా దివ్య దర్శనం నాకు లభించిందని ఆ బ్రాహ్మణ పండితుడు మాతో అన్నాడు. ఆ తర్వాత సంతోషంగా వెనుతిరిగాడు.

ఈ మాదిరిగా అస్పృశ్యతా నివారణ ఎలా పరిష్కరించగలమో, మెహెర్‌బాబా ఆచరణలో చూపారు.

**(అవతారుని సాంగత్యంలో ధాకేజీ గురించి మరిన్ని విషయాలు వచ్చే సంచికలో)**

**-సశేషం**

# ఒక్కమాట

శ్రీ టి. కుటుంబశాస్త్రిగారి కుమారుడు, శ్రీ టి.ఎ.కృష్ణ- మండపేట- తన వద్దవున్న గ్రంథం In the company of Avatar Meher Baba- by M. Dhake Phalkar ఒరిజినల్ ప్రతిని మెహెర్‌బాబా పత్రికకు పంపారు. ధన్యవాదాలు. జైబాబా

ఐతే, ధాకేజీతో శ్రీ కృష్ణగారికి ఉన్న పరిచయం గురించి, అలాగే బాబా ప్రేమికులు ఎవరికైనా ధాకేజీతో గల పరిచయం, వారి పాత జ్ఞాపకాలు- ఫోటోలు ఇతరత్రా పంపగల్గితో - ఉభయతారకం - ప్రేమతో స్వీకరించి ప్రచురించగలం !!

# బాగుంది కొనసాగించండి

ధాకేజీ జీవిత సంగ్రహం బాగుంది. ఇలాగే కొనసాగించమని శ్రీ యాగంటి సుబ్బయ్య, ముటుకూరు, డా॥ యం.బి.వి.ఆర్.శర్మ హైదరాబాద్ విడివిడిగా ఒక లేఖలో తెలిపారు. మీరెందరో టెలిఫోన్లో 'బాగుందని' ప్రోత్సహించారు. – జైబాబా

# భావూజీ కుటుంబీకులు హైదరాబాద్ పర్యటన

భావూజీ భార్య శ్రీమతి రమా కల్చూరీ, కుమార్తె షీలా, అల్లుడు ఫెన్‌స్టర్ హైదరాబాద్‌లోని కోఠి బాబా సెంటర్‌కు సెప్టెంబర్ 28న, జూబ్లీహిల్సుకు సెప్టెంబర్ 29న విచ్చేసారు. ఈ సందర్భంగా శ్రీమతి రమా కల్చూరీ, షీలాజీ- అవతారుని సన్నిధిలో వారు గడిపిన విషయాలు విశేషాలు తెలియజేశారు.

షీలాజీ పసిప్రాయంలో ఉండగానే భావూకల్చూరీ మెహెర్‌బాబా చెంతకుచేరి మండలి సభ్యునిగా చేరినారన్న సంగతి పాఠకులకు తెలుసు. శ్రీమతి రమా కల్చూరీ తమ ఇద్దరు పిల్లల విద్యాబుద్ధులు చెప్పించారని చెప్పుకోవాలి. ఐతే స్కూళ్ళకు సెలవు దినాలు ప్రకటించినపుడు బాబా అనుమతితో ఆయన ఎక్కడ వుంటే ఆ ప్రాంతానికి వీరు వెళ్ళేవారు. వీరితో బాబా ఆటలు ఆడారు. పాఠాలు చదివించారు. ట్యూషన్లు చెప్పించారు. భగవంతుని సన్నిధిలో వీరి జీవనం నల్లేరుపై నడకలా కొనసాగింది. ఆనాటి ఆ మధురస్మృతులనే షీలాజీ **Growing with God** పేరిట గ్రంథస్తం చేశారు. ఆ గ్రంథం హైదరాబాద్‌లో ప్రింటవుతోంది!!

ఆ అచ్చుపనులు అజమాయిషీకై రెండ్రోజులపాటు శ్రీమతి రమా కల్చూరి- తన కుమార్తె ఆమె భర్తతో కల్సి భాగ్యనగరం వచ్చారు. అవతారునితో వారి అనుబంధవిశేషాలు కొన్నింటిని వివరించారు. బాబా సెంటర్లు సందర్శించారు.





# గుంటూరు సెంటర్‌లో

7.9.1953లో ప్రియతమ బాబా డెహ్రాడూన్‌లో వున్నారు. ఆ రోజుననే జొరాష్టరుని జన్మదినోత్సవము వచ్చినది. ఆ పవిత్ర దినమున "బాబా" తాను Highest of the High – ఉన్నతోన్నతుడనని ప్రకటించారు.

ఆ ప్రకటన ప్రాముఖ్యతను పురస్కరించుకుని 7.9.2008 ఆదివారం అవతార్ మెహెర్‌బాబా గుంటూరు సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమము నిర్వహించడమైంది.

ముందుగా బాబా ప్రేమికులచే సంకీర్తన, ఆ పిదప శ్రీ కె.కనకయ్య "బాబా" ప్రకటించిన Highest of the High, ప్రకటన చదివి దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. శ్రీ బి.డి. నరసింహారావు ప్రార్థనలు చేసారు.

# www.srimeherbaba.com

కంప్యూటర్‌లో ఇంటర్‌నెట్ సౌకర్యం ద్వారా మీరు ఏ దేశంలో ఏప్రాంతంలో వున్నా, మెహెర్‌బాబా సంచికలను క్రమంతప్పక చదవవచ్చు!! ఇంటర్‌నెట్‌లో www.srimeherbaba.com లో మెహెర్‌బాబా పత్రికలను మీరొకసారి తిలకించండి.

'మెహెర్‌బాబా సంచిక' ప్రతిని ప్రతినెలా 25వ తేదీలోగా www.srimeherbaba.com లలో చూడవచ్చు.మెహెర్‌బాబా పత్రిక వార్షిక చందాదారులు, జీవిత సభ్యుల వివరాలు కూడా ఈ వెబ్‌సైట్‌లో సందర్శించండి.

మీ అడ్రస్సుల్లో మార్పులుంటే తక్షణం తెలియజేయండి!!

**పిన్‌కోడ్** మీ చిరునామ పంపే సమయంలో దయచేసి పోస్టల్ పిన్‌కోడ్ తప్పక రాయవల్సిందిగా మనవి!!

# నూరేళ్ళు చల్లగా

తాడేపల్లిగూడెం మెహెర్‌బాబా సెంటర్, సుబ్బారావుపేట కేంద్రంలో 10-08-08 న ఆదివారం సాయంత్రం 7 నుండి 9 వరకు బాలగోపాల భాస్కరరాజు గార్కి 91వ పుట్టినరోజు సందర్భముగా ప్రత్యేక సహవాస్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమములో 91 క్యాండిల్ వెలిగించి భాస్కరరాజుగారు, ఆయన భార్య గోవిందమ్మగారు కలిసి కేకు కట్ చేసారు. భాస్కర రాజు నూరు సంవత్సరాలు ఇలాగే కార్యక్రమాలు చేసుకోవాలని స్థానిక బాబా ప్రేమికులు అవతారుడ్ని అభ్యర్థించారు. దసరా సందర్భముగా సుబ్బారావుపేట కేంద్రం నుండి 47 మందితో మెహెరాబాద్ వెళ్ళుచున్నాము. 2.12.08 నుండి 11.10.08 తిరిగి వచ్చెదము.

# Discourses by Meher Baba
# • GOOD AND EVIL

# మంచీ- చెడులు

- డా॥ యం.బి.వి.ఐ.ఆర్.శర్మ ఎం.ఏ., పి.హెచ్.డి




**వ్యతిరేకమైనవాని ద్వారా అనుభవం యొక్క పరిణామం**

మానవ మనస్సు కేవలం అనుభవాలను పొందటమే కాదు, వాటిని ఎల్లప్పుడూ పరీక్షిస్తూ ఉంటుంది.

కొన్ని అనుభవాలు ఆమోదయోగ్యం గానూ, కొన్ని అందుకు విరుద్ధంగాను ఉంటాయి. కొన్ని అనుభవాల వలన సుఖం కలుగుతుంది,

కొన్నింటివలన దుఃఖము కలుగుతుంది. కొన్ని అనుభవాలు హాయిగా ఉంటాయి, మరికొన్ని బాధను కలుగచేస్తాయి. కొన్ని అనుభవాలు మానవుని జీవితానికి అడ్డు తగులుతూ ఉంటాయి, కొన్ని సంపూర్ణత్వానికి, స్వేచ్ఛకు దారితీస్తాయి, కొన్ని అనుభవాలు మంచివిగాను, కొన్ని చెడ్డవిగాను ఉంటాయి. జీవితాన్ని ఒక ప్రత్యేకమైన దృష్టితో చూచినప్పుడు మానవుని ఊహ ఈ వ్యతిరేకాలను సృష్టిస్తుంది.

**అంగీకారయోగ్యమైనవి, అయోగ్యమైనవి**

ఏది అంగీకారయోగ్యమో, ఏది కాదో అని మానవుని దృష్టి పరీక్షిస్తూ ఉంటుంది. ఒకానొక క్షణంలో తమ ఆధిపత్యాన్ని చలాయించే కోరికల స్వభావాన్ని బట్టి మానవుని

• Discourses- by Meher Baba, Good and Evil - Page 61-66





**మెహెర్‌బాబా ప్రవచనాలు**

మెహెర్‌బాబా ప్రవచనాలు (Meherbaba Discouses) చాలా భాగం అచ్చులో ఇంగ్లీషులోనే వున్నాయి. తెలుగులో చాలామంది పెద్దలు వాటిని అనువదించారు. ఐతే ఈ అనువాదం కంటే ఆంగ్లంలోని ఒరిజినల్ ప్రతి చాలా సులభంగా ఉందని భావించేవారితో మేమూ ఏకీభవిస్తాము. ఇటీవల సులభ వ్యావహారికంలో తెలుగులో మెహెర్‌బాబా ప్రవచనాలు రాసి పంపవల్సిందిగా చేసిన మా విజ్ఞప్తిమేరకు Good & Evil అనే అంశంపై Dr. MBVIR శర్మ, హైదరాబాద్, పంపిన తెలుగు అనువాదాన్ని బాబా ప్రేమికులు ఆసాంతం చదివి - స్పందించగలరు

దృష్టి మారుతూ ఉంటుంది. అయితే మానవుని మనస్సులో ఏదైనా కోరిక ఉన్నంతకాలము, అతడు ఆ కోరికను బట్టి తన అనుభవానికి వెలకట్టి దానిని రెండు భాగాలుగా విభజిస్తాడు- ఒకటి ఆ కోరికను నెరవేర్చేది, అందువలన అంగీకారయోగ్యమైనది, రెండవది కోరికను నెరవేర్చకుండా అడ్డు పడేది, అందువలన అది అయోగ్యమైనది. జీవితాన్ని, అనూహ్యంగా అది తెచ్చే చిక్కులు, లేక సంకోచములను ఎదుర్కోనడానికి బదులు మనస్సు ఒక నియమానుసారం జీవితాన్ని వ్యతిరేకమైనవానిగా విభజిస్తుంది, వానిలో ఒకటి సమ్మతము, మరొకటి అసమ్మతము.

**మంచికూడా కోరికనుబట్టి ఉంటుంది.**

మానవ మనస్సు సృష్టించిన మంచి చెడులమధ్య ఉన్న వ్యతిరేకాల విభజన అధ్యాత్మికంగా చాలా ముఖ్యమైనది. అది కోరికల యొక్క హద్దులనుండి బయటపడాలనే కోరక మీద ఆధారపడి ఉంటుంది. కోరిక యొక్క బంధనాలను ఎక్కువచేసే అనుభవాలు, కార్యకలాపాలు మంచివి. కోరికలను బట్టి మంచి అనుభవాలు, కార్యకలాపాలు ఉంటాయి గనుక చెడ్డ అనుభవాలు కార్యకలాపాలవలనే బంధింపబడతాయి.

కోరికలన్నీ అదృశ్యమైనప్పుడే బంధనాలు అన్నీ అదృశ్యమవుతాయి. అందువలన మంచి చెడులు సమంగాతూగి, పరస్పరము కలిసి పోయినప్పుడు పరిమితమైన కోరికలను కలిగి ఉండటానికి అవకాశమే ఉండదు.

**మానవుడు జంతు సంస్కారాలతో బయలు దేరుతాడు**

మానవులలో చైతన్యం పూర్తిగా అభివృద్ధి చెందినప్పటికీ మానవుడు చెడ్డగుణాలను ఎక్కువగా కలిగిఉంటాడు.

పరిణామ దశలో నిమ్న మానవుని (Subhuman), చైతన్యం మోహము, దురాశ, కోపములవంటి పరిమిత గుణాలకు లోనై పనిచేస్తుంది. అటువంటి అహంకార పూరిత

గుణాలు సృష్టించి, పోషించిన అనుభవాలు, కార్యకలాపాలు అభివృద్ధి చెందుతున్న మనస్సును ప్రభావితం చేస్తాయి. నటుల కదలికలను ఫిల్ము రికార్డు చేసినట్లు మనసు వాటిని తనలో రికార్డు చేసుకుంటుంది. అందువలన చెడుగా ప్రవర్తించడం తేలిక, మంచిగా ప్రవర్తించడం కష్టం. జంతువుల జీవితం నుండి మానవ చైతన్యం పుట్టింది. ఆ జీవితం జంతువుల మోహము, దురాశ, కోపములచేత నిశ్చయింప బడుతుంది. ఒక్కొక్కప్పుడు కొన్ని జంతువులు స్వార్థం త్యాగం, ప్రేమ ఓర్పు వంటి మంచి గుణాలను అభివృద్ధి పరచుకుంటాయి. కూడబెట్టిన జంతు సంస్కారాలన్నీ చెడ్డవై ఒక్కటి గూడా మంచిదిగా లేకపోతే, మానవ చైతన్యంలో మంచి స్వభావం ఉండటం అసంభవం.

**మంచి సంస్కారాలను అలవాటు చేసుకొనవలసిన అవసరము**

కొన్ని జంతు సంస్కారాలు మంచివి అయినప్పటికీ, చాలా సంస్కారాలు చెడ్డవిగా ఉంటాయి. అందువలన ప్రారంభంలో మానవచైతన్యం చాలావరకు చెడ్డ సంస్కారాలకు లోనై ఉంటుంది. మానవ పరిణామం జరిగేటప్పుడు ప్రారంభము నుండి మంచి సంస్కారాలను అలవాటు చేసుకోవటంలేనే వాటిని అభివృద్ధిచేసే సమస్య యిమిడి ఉంటుంది. అవి చెడ్డ సంస్కారాలను అణిచి వేస్తాయి. జంతు జీవితంలో అధికారం చలాయించే వ్యతిరేక అనుభవాలను కార్యకలాపాలను అలవాటు చేసుకుంటే మంచి సంస్కారాలను సాధించవచ్చును. మోహానికి వ్యతిరేకం ప్రేమ, దురాశకు వ్యతిరేకం ఉదారస్వభావం, కోపానికి వ్యతిరేకం ఓర్పు, ప్రేమ, ఉధార స్వభావం, ఓర్పు వీటిని అలవర్చుకునే ప్రయత్నం చేస్తే, మానవుడు మోహము, దురాశ, క్రోధము- వీటిని నిర్మూలించగలడు.

**పాపాత్ముడు పుణ్యాత్ముడు**

ఎవరైనా సరే సంస్కారాల హద్దుల నుండి స్వేచ్ఛను పొందాలంటే సామాన్యంగా మంచి చేయటానికి చెడుని వదిలి పెట్టాలి. ఎవరైనా ఎప్పుడైనా మంచిగా గానీ చెడుగాగానీ ఉన్నాడంటే అది అతని దృఢమైన సంస్కారాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ దృష్టితో చూచినట్లుయితే పాపాత్ముడు, పుణ్యాత్ముడు కూడా విశ్వంలో ఉన్న చట్టాలకు అనుగుణంగా ఉంటారు. ఆ యిద్దరి యొక్క మొదలు, చివర రెండూ ఒకటే.

పాపాత్ముడు తనమీద **'యితడుపాపి'** అని శాశ్వతంగా ముద్ర పడిందే అని విచారించనక్కరలేదు, **'నేను చాలా నీతి మంతుడనని'** పుణ్యాత్ముడు గర్వపడనక్కరలేదు, ఎంత పుణ్యాత్ముడైనా, కొన్ని తప్పిదాలు చేయకుండా, నీతి మంతుడు కాలేదు. తనను తాను అభివృద్ధి చెంది మంచిగా మారలేనంత చెడుగా ఉండడు. ఎంత చెడ్డవాడైనా, మానవ జాతికంతకు ఒక ఆదర్శంగా ఉండే వరకు క్రమక్రమంగా ప్రయత్నిస్తాడు, ప్రతివానికి ఆ ఆశ వుంటుంది. ఎవడూ చింతించనక్కరలేదు, నిరాశచెందనవసరంలేదు.





మంచి కొరకు చెడును త్యాగం చేయటం వలన దైవత్వాన్ని పొందటానికి మార్గం ఏర్పడటం ఖాయం.

**పరిమిత ఆత్మ మంచి సంస్కారాలలోనూ ఉంటుంది. చెడ్డ వాటిల్లోనూ ఉంటుంది.**

క్రమక్రమంగా మంచి చేస్తూ ఉంటే దాని వెంట ప్రేమ, ఉదారత్వం, శాంతి వస్తాయి. ఈ గుణాలతో కూడబెట్టిన మంచి సంస్కారాలు, వ్యతిరేక గుణాలైన మోహము, దురాశ, కోపములను అణచివేసి సమతౌల్యాన్ని పాటిస్తాయి. మంచి చెడు సంస్కారాలను సమతౌల్యంచేసినప్పుడు రెండు రకాల సంస్కారాలు ఆగిపోయి చైతన్యము వాటి బంధనము నుండి విముక్తిని పొంది స్వేచ్ఛను పొందే దశకు చేరుకుంటుంది. ఈ ఖాతాను ముగించాలంటే జమ ఖర్చులు రెండూ సరిగా సమానంగా ఉండాలి. కాని సామాన్యంగా ఖర్చు జమకంటే ఎక్కువగాను, లేక జమ ఖర్చుకంటే ఎక్కువగాను ఉంటాయి. ఆ ఖాతా అట్లా నడుస్తూనే ఉంటుంది.

ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే ఖర్చు ఎక్కువగా ఉండువలననే ఖాతా నడుస్తూ ఉండదు, జమ ఎక్కువగా ఉన్నప్పుడు కూడా అది నడుస్తూనే ఉంటుంది. రెండూ సరిగా సమానంగా ఉన్నప్పుడే ఖాతాను మూసివేయవచ్చును. సంస్కారాల విషయంలో సమతౌల్యం అరుదుగా ఏర్పడుతుంది. ఎందుకనగా ఎప్పుడో ఒకప్పుడు మంచి సంస్కారాలు గానీ, చెడు సంస్కారాలుగానీ ఆధిక్యంలో ఉంటాయి. జమగానీ, ఖర్చుగానీ ఎక్కువగా ఉన్నప్పుడు ఖాతాను మూసి వేయలేము, అట్లాగే పరిమిత జీవియొక్క జీవితము మంచి సంస్కారాలు లేక చెడు సంస్కారాలు ఆధిక్యత వలన పెరిగి పోతుంది. మంచి చెడు సంస్కారాల మధ్య పరిమిత జీవి పోట్లాడుతూ ఉంటాడు. ఈ రెండింటిని అంతమొందించాలంటే అవి సరిగాసమానం ఉండేటట్లు చూడాలి.

**మంచి చెడు సంస్కారాల సమతౌల్యం అవి పరస్పరం త్రోసిరాజు అనటం**

మంచి చెడు సంస్కారాల సమతౌల్యం, పరస్పరం త్రోసిరాజనటం గణితంలో లెక్కవేసి ఖాతాను సరిచేయటం వంటిదికాదు. కేవలం సమాన మొత్తాల సమస్యే అయితే, మంచి సంస్కారాలను ఎల్లప్పుడూ కూడబెట్టి పరిష్కరించవచ్చు. చెడు సంస్కారాలు తక్కువ పరిమాణంలో కూడబెట్టినట్లయితే ముందుగానో, వెనుకగానో మంచి సంస్కారాలే చెడ్డవానికంటే ఎక్కువగా ఉంటాయి. అవి అవసరమైన సమతౌల్యాన్ని అడ్డుకుంటాయి చైతన్యాన్ని అభివృద్ధి పరచటానికి మంచి చెడు సంస్కారాలు సమతౌల్యంగా ఉండటమేకాకుండా వాటిలో ఉండే వ్యతిరేకతను వేరువేరుగా ఎదుర్కోవాలి అంటే, ఒక విధంగా చైతన్యంలో ఎదురయ్యే ప్రతి సమస్య గుణాత్మకంగా కూడబెట్టిన రకరకాల

## 2009 మార్చి నాటికి రెడీ

# ఆంధ్రుల అతిథి గృహం



మెహెరాబాద్ ఆంధ్రుల అతిథి గృహం నిర్మాణానికి బాబా ట్రస్టు చైర్మన్ శ్రీ భావూ కల్చూరీ అక్టోబర్ 9న మధ్యాహ్నం 12 గంటల సమయంలో శంఖుస్థాపన చేశారు.

తెలుగు వారి సాంప్రదాయం ప్రకారం ఈశాన్యంలో ముందుగా తీసిన చిన్న గోతిలో సువర్ణ, రజితాలతోపాటు, నవధాన్యాలు, సిమెంటు, యిసుక మిశ్రమాలను తాపీతో వేసి భవన నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు.

ఆ తర్వాత వరుస క్రమంలో ట్రస్టు సభ్యులు జాల్.పి.దస్తూర్, శ్రీధర్ కేల్కర్, రమేష్ జంగ్లీ, మెహెర్‌నాథ్ కల్చూరీ, కె.హెచ్.కె.ప్రసాద్, ఎ.ఎన్. రాజగోపాల్ డా॥ టి.వెంకట స్వామి, బి.రామక్రిష్ణయ్య, ఎన్.మహేశ్వరరావు, పి.యన్.ఆర్ బోసు, సి.హెచ్.నాగేశ్వరరావు, కె.వి.రత్నం, వి.ఆర్.కె. శాస్త్రి, కె.పి.ఆర్. స్వామి, డా॥ కెశవరావు, కె.హనుమంతరావు, కర్రి మురళీధర్, నీరుమతీ పాంచాల్, అన్నాఖండాలే, సురేష్ వర్మ, రామనాథ్ వర్మ, ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం, డా॥ టి. వెంకటస్వామి సంకలనం చేసి ప్రచురించిన 'Avatar Meher



మెహెర్‌బాబా అక్టోబర్ 2008

Baba's Garden of Divinity' గ్రంధాన్ని భావూజీ అవిష్కరించారు.

ఎలాంటి ఉపన్యాసాలు లేని ఈ కార్యక్రమం, పండుగ వాతావారణంలో బాబా ప్రేమికుల సమక్షంలో ఘనంగా జరిగింది.

ఈ విశ్రాంతి భవన నిర్మాణం - నిర్వహణకై ఎంపికచేసిన ఐదుగురు కార్యవర్గ సభ్యుల జాబితాను ట్రస్టు సభ్యులు జాల్ దస్తూర్ ప్రకటించారు.

1. ముఖ్య సలహాదారుడు - డా॥ టి. వెంకటస్వామి
2. అధ్యక్షుడు - కె.హెచ్.కె.ప్రసాద్, హైదరాబాద్
3. ఉపాధ్యక్షులు - వి. కృష్ణ ప్రసాద్, విశాఖపట్నం
4. కార్యదర్శి, కోశాధికారి - వై.ఎస్.రావ్, మెహెరాబాద్
5. సంయుక్త కార్యదర్శి - బి.రామక్రిష్ణయ్య, హైదరాబాద్.

కాగా, సభ్యులుగా ఎన్. మహేశ్వరరావు, హైదరాబాద్, పి.ఎస్.ఆర్.బోస్, రాజమండ్రి, కె.వి. రత్నం (విశాఖ), సి.హెచ్. నాగేశ్వరావ్ (చల్లపల్లి) రంగప్రసాద్ (శ్రీకాకుళం), తదితరులను నామినేట్ చేసినట్లు ప్రకటించారు.

సుమారు రూ. 30 లక్షల అంచనాలతో చేపట్టిన ఈ అతిథి గృహ నిర్మాణానికి తెలుగు బాబా ప్రేమికులందరూ తమ వంతుగా తగిన సహాయం అందించాలని వై.ఎస్.రావ్ కోరారు. శంఖుస్థాపన కార్యక్రమం రోజననే కె.పి.ఆర్.స్వామి (హైదరాబాద్) రు.20,000/- సి.హెచ్.జానకిరామయ్య రు.25,000/ - వి. కృష్ణ ప్రసాద్ (విశాఖ) రు. 2,00,000/-, కె.హెచ్.కె.ప్రసాద్ రు.5 లక్షలు, ఇలా సుమారు రు. 10 లక్షలు మేరకు నగదు అందినట్లు పి.ఎస్.ఆర్ బోస్ తెలిపారు.

తెలుగు వారికి ప్రత్యేక అతిథి గృహం అవశ్యకత గురించి ప్రస్తావిస్తూ, మెహెరాబాద్‌లో వేసవి సమయంలో

### విజ్ఞప్తి

అమరతిథి రోజుల్లో న్యూసైట్, **E, F, G, H** గుడ్ద టెంట్‌లలో ఎండనక- వాననక రాత్రిళ్ళు చలికి చంటి పిల్లలతో గజగజ వణికిన సందర్భాలు గమనంలోకి తీసుకుని, ఈ అతిధిగృహ ఆవశ్యకత, ప్రాముఖ్యతలను గుర్తించాలి.

ముందుతరాలవారికి అవతారుని ప్రేమకానుకగా అందించేలాగ, మెహెరాబాద్‌లో నిర్మించతలపెట్టిన ఈ బృహత్తర నిర్మాణంలో ప్రతి ఒక్క బాబా ప్రేమికుడు తగిన సహాయం అందించాలని మెహెర్‌బాబా పత్రిక పక్షాన మేం కూడా విజ్ఞప్తి చేస్తున్నాం. -సంపాదకులు

ఈ భవన సముదాయం బాబా ప్రేమికులకు ఉపయోగపడుతుందని వై.ఎస్.రావ్ అన్నారు. రాత్రి 10 గంటల తర్వాత. విచ్చేసే ప్రేమికులకు ఇక్కడ బస- వసతి కల్పిస్తామని ఆయన అన్నారు.

అమరతిథి, మౌనదినం యితర రోజుల్లో అధికసంఖ్యలో మెహెరాబాద్‌కు విచ్చేసే బాబా ప్రేమికులకు, ముఖ్యంగా వయస్సు రీత్యా పెద్ద వాళ్ళకు, వారి ఆరోగ్య పరిస్థితుల రీత్యా ఆంధ్రుల అతిథి గృహం చక్కని ఆతిధ్యం అందించనుంది.

ఎగువ మెహెరాబాద్‌లోని న్యూ సైట్‌కు ఓ ప్రక్కన, బాబా సమాధికి చాలా దగ్గరలో బి.ఎస్.ఎన్.ఎల్. టవర్‌కు ఎదురుగా, మెహెర్‌బాబా కోఆపరేటివ్ కాలనీ- **మెహెర్‌నజర్‌కు** ప్రక్కనే ఈ అతిథి గృహం నిర్మాణం జరుగుతోంది.

కరెంటు సౌకర్యం తీసుకున్నారు. బోరు బావి తవ్వారు. భూగర్భ జలాలు, త్రాగునీరు పుష్కళంగా లభించింది. ఇదొక శుభపరిణామం. 45 కుంటలు (సుమారు 500 గజాలు) విస్తీర్ణంలో చేపట్టిన ఆంధ్రుల అతిథి గృహం 2009 మార్చి లోగా పూర్తి చేయ్యాలన్నది తమ లక్ష్యం అని వై.ఎస్.రావు తెలిపారు.

ఈ భవన నిర్మాణం కోసం నగదు/ వస్తు రూపేణా సహాయ సహకారాలు అందజేయదల్చినవారు దయచేసి శ్రీ వై.ఎస్.రావు Secretary for Andhra Rest House, Aramgoam village, Meheranand, MEHERABAD, AHMEDNAGAR District, Maharashtra ఫోన్- 0881-32318667, 9848111671 సంప్రదించగలరు.

# మెహెరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ధమాకా

ఎగువ, దిగువ మెహెరాబాద్‌లలో ఎక్కడ చూసినా ఎవరిని పలకరించినా స్థలాన్వేషణలు, స్థలాల కొనుగోళ్ళు గురించే కబుర్లు.

ఆరంగాం గ్రామంలో గేటెడ్ కమ్యూనిటీల ఆవిర్భావం జరుగుతోంది. ఏడాది క్రితం ఎకరం ఒక లక్ష రూపాయలు ఉండేది. ఈ రోజున ఒక కుంట ఒక లక్ష రూపాయలకు దొరకడం లేదు. ఒక ఎకరం అంటే 40 కుంటలు.

ఈ విషయంలో మన బాబా ప్రేమికులు యితోధికంగా సహకరిస్తున్నారు, అని ట్రస్టు చైర్మన్, భావూజీ ఇటీవల ఒక సందర్భంలో దిగువ మెహెరాబాద్‌లోని పిలిగ్రిం సెంటర్‌లో మాట్లాడుతూ అన్నారు.

రానున్న రోజుల్లో మెహెరాబాద్ అతి పెద్ద పుణ్యక్షేత్రంగా భాసిస్తుందని మెహెరుని మాటలకు ఇది ఆనవాలుగా మనం భావించాలని భావూ అన్నారు.





కొసమెరుపు -

# తస్మాత్ జాగ్రత్త!!

ఈ రియల్ ఎస్టేట్ బూం విషయంలో కొంత జాగ్రత్త సుమండీ!!

సరిగ్గా ఒక దశాబ్దం క్రితం హైదరాబాద్ బాబా ప్రేమికుడొకరు సుమారు 15 మందికి 500 గజాలు చొప్పున ఇప్పిస్తానని చెప్పి తీసుకున్న నగదుకు నేటికీ గజం జాగా చూపలేదు. ఆనాడు ఆలస్యం చేస్తే అంతే సంగతులని, అందర్నీ తొందర పెట్టి, 24 గంటల్లో నగదు చేతబట్టిన ఆ ఘనుడు దశాబ్దం దాటుతున్నా ఈ రోజుకీ ముఖం చాటేస్తున్నాడు.

**తెలుగు బాబా ప్రేమికులారా, మెహెరాబాద్‌లో స్థలాలు కొనుగోళ్ళులో తస్మాత్ జాగ్రత్త!!**

# శ్రీకాకుళం కేంద్రం

శ్రీకాకుళం కేంద్రంలో తొలి మహిళా సదస్సు 21.09.2008 ఆదివారం నిర్వహించడమైంది. ఈ ప్రత్యేక సహవాస్‌లో స్త్రీలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ఉదయం 5 గంటలకు నగరసంకీర్తనలతో ప్రారంభమైనది. అనంతరం 6.30 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణ శ్రీమతి సీతా కళ్యాణి చేసి , పతాక విశిష్టత గురించి వివరించారు.

9.30 గంటల నుండి మెహెర్ ప్రేమిక సహవాస్ ప్రారంభమైంది. ఇందులో స్త్రీలు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు, యువత, అందరూ పాల్గొని చక్కని సంకీర్తనలతో బాబా ప్రవచనములతో, అవతారుని జీవితచరిత్రపై ఉపన్యాసములతో కార్యక్రమం ఆద్యంతం ప్రేమ వాతావరణంలో అమితానందంతో సాగినది. శ్రీమతి మాలతిగారు ముఖ్యవక్తగా బాబా స్త్రీ మండలి గురించి, పాశ్చాత్య స్త్రీ ప్రేమికులు రేనోగేలీ, హెలెన్‌థామ్‌ల గురించి ప్రసంగించారు. శ్రీమతి ఉమాదేవిగారు కార్యనిర్వహణ అతి చాకచక్యముగా అందరినీ మెప్పించేలా చక్కని సూక్తులను తెలుపుతూ నిర్వహించారు. ముఖ్య అతిధిగా డాక్టర్ అనూరాధ, లాయర్ సుధారాణి పాల్గొన్నారు. సుమారు 250 మంది స్త్రీలు, 100 మంది పురుషులు పాల్గొన్నారు.

శ్రీ రాం చందర్ బృందం, హైదరాబాద్ బుర్రకథా గానం చేసారు.

## పెండ్లిపిలుపు

చి॥ల॥సౌ॥ మెహెర్ సుధ వివాహము చి॥ లీలా ఆనంద్‌తో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, మండపేటలో 5.10.2008, ఆదివారం జరుపుతున్నట్లు మల్లిపూడి పనసన్న (పెద్ద) శ్రీమతి సత్యవతి ఆహ్వానం పంపారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: *మల్లాది రామారావ్, న్యూఢిల్లీ***

జూన్ 16వ తేదీన ఆశ్రమం పిల్లలకి బాబా భగవన్నామ స్మరణ ఎలా చేయాలో చెప్పారు. భగవన్నామాన్ని మననంచేయటానికి వీలుగా వో చిన్న జపం నేర్పారు.

**"హరి, పరమాత్మ, అల్లా,**

**అహురమజ్దా, భగవంతుడా**

**యాజ్‌దాన్, హూ"**

అంటూ స్కూలు పేరేడ్‌లో, క్లాసులు మొదలయ్యే ముందు, క్లాసు అయిపోయాక భగవంతుడిని స్మరించమన్నారు.

పేరేడ్‌లో సూర్యుడికి ఎదురుగానిలబడండి. వో కుర్రాడు నామజపం చెప్తాడు. వెంటనే మిగతావారందరూ ఏకకంఠంతో చెప్పాలి. ఈ ప్రార్థన పదిహేను నిమిషాలు చేయండి. అరగంట సేపు చేయగలిగితే మంచిదే. మరచి పోకుండా రోజూ భగవన్నామస్మరణ చేయండి.

అలాగే, క్లాసుల్లో చేసే ప్రార్థన ఐదు నిముషాలు చేస్తే చాలు. ఐతే అందరూ లేచి నిలబడి, నామజపం చెప్పాలి అని బాబా పేర్కొన్నారు.

బాబా ఆదేశాన్ని పిల్లలు తూ.చ. తప్పకుండా పాటిస్తామన్నారు. ఆవేళ లోనావాలా నుంచి ఘనీ వచ్చాడు.

బొంబాయి నుంచి ఖుస్రూ జంషెడ్ దస్తూర్ వచ్చాడు. ఇతనొక లాయరు. ఆర్థిక ఇబ్బందుల్లో వున్నాడు. బాబా నన్ను గట్టునపడేయవా', అని ప్రార్థించాడు.

ఎప్పటిలాగా, బాబా చిరునవ్వు నవ్వారు. నీ కోరిక తీరుస్తాను. కానీ, నువ్వు నా షరతులకి వొప్పుకోవాలి అన్నారు.

ఏమిటీ షరతులని దస్తూర్ అడిగాడు.





'అబ్బే అవేమి అంతకష్టమైనదికాదు.

నువ్వు ఇక్కడే మెహెరాబాద్‌లో వుండిపోవాలి.

ఇక్కడి స్కూల్లో పని చేయాలి అన్నారు. కొంత వ్రాత పనికూడా వుంటుంది. ఎలా వ్రాయాలో చెప్తాను అని స్పష్టం చేశారు. మీ వాళ్ళతో మాట్లాడు. వాళ్ళేమంటారో విను. బాగా ఆలోచించి వో నిర్ణయం తీసుకో అన్నారు.

అయితే మా వాళ్ళతో మాట్లాడివస్తానని, దస్తూర్‌గారు బొంబాయి వాపసు వెళ్ళాడు.

జూన్ 16వ తేదీకి వో విశిష్ఠతవుంది. జొరాస్టరు భౌతిక శరీరాన్ని వదిలిపెట్టినది ఈ వేళనే. జోపిడీ వరండా బాబా స్వయంగా శుభ్రం చేశారు. ఇటీవల వర్షాలవల్ల వరండా అంతా బురదగా వుంది. ఇప్పుడు వరండా మెరుస్తోంది.

గత పదిహేను రోజులుగా బాబా మెహెరాశ్రమంలో ఎక్కువ సేపుంటున్నారు. తరచు గంటల సేపు అక్కడ కూర్చొని స్కూల్లో జరుగుతున్న ప్రతి చిన్న పనినీ స్వయంగా గమనిస్తున్నారు, కానీ, జూన్ 18న మాత్రం అలాచేయలేదు సరికదా, ఉదయం 11 గంటలకే మెహెరాబాద్ కొండపైకి వెళ్ళారు. ఘనీ, రమ్జూ, మరికొంతమంది మండలి



*Meher Ashram schoolboys, Meherabad, 1927: Abdulla Pakrawan (Chhota Baba) seated next to Baba*

వారిని వెంట తీసుకువెళ్ళారు. రోజువారి కార్యక్రమం నుంచి ఈ వేళ "హాలిడే" అన్నారు.

రాత్రి ఎనిమిది గంటలవరకూ అందరూ కొండపైనే వున్నారు.

టాంక్ రూమ్‌లోనే ఎక్కువ సేపు గడిపారు. అక్కడే రకరకాల ఆటలు ఆడారు. టేబుల్ టెన్నీస్‌కి ఏర్పాట్లు చకచక జరిగాయి. బాబా కూడా సరదాగా కాసేపు టేబుల్ టెన్నీస్ ఆట ఆడారు.

ఆవేళ్టి మరోవిశేషం, విందు భోజనాలు.

బాబావారికోసం, మండలి కోసం ప్రత్యేక వంటకాలు కొండపైకే వచ్చాయి.

మధ్యాహ్న భోజనం, రాత్రి విందు అక్కడే. వాళ్ళకారోజున నోరూరించే ఆ వంటకాలని చూస్తూ ఘనీ ఏమన్నాడో తెలుసా? ఇంత రుచికరమైన భోజనం రోజూ పెడితే, ఇక్కడే, మెహెరాబాద్‌లోనే వుండి పోతాను. ఎక్కడికీ వెళ్ళాలని లేదు అన్నాడు. ఈ వంటల్నీ రంజూ, బాబా చెవిన వేశాడు. అయితే అలాగే కానిమ్మని బాబా అన్నారు. "ఈ వేళ చేసినట్లుగా రోజూ మంచి భోజనం నీకు దొరుకుతుంది ఇక్కడ.

నెలకి రెండువారాలు ఇక్కడే వుండు. రమ్జూ వుండటంలేదా. ప్రతినెలా కొద్దిరోజులపాటు అతనిలానే నువ్వూ చేయమన్నారు. ఘనీ ఖంగు తిన్నాడు. ఇది వూహించని పరిణామం.

ఏదో కాకతాళీయంగా అన్నమాటకి బాబా వెంటనే స్పందిస్తారనుకోలేదు. కాసేపు తటపటాయించాడు. మాట దాటవేయడానికి ప్రయత్నించాడు.

బాబా వూరుకొంటారా? నాలుగు చివాట్లు వేశారు. నీ మాటకి నువ్వే కట్టు బడివుండటం లేదని నిలదీశారు. పాపం ఘనీకి ఏంచేయాలో పాలుపోలేదు. కాసేపు తర్జన భర్జన పడ్డాక సరే, బాబా ఆదేశానుసారమేనడుచుకొంటాను. ఇక్కడ మెహెరాబాద్‌లో నెలకి రెండు వారాలు గడపుతాను అని చెప్పాడు.

ఇంతలో ఆశ్రమంలో పిల్లల సంఖ్య పెరుగుతున్న వైనం చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం బాలుర ఆశ్రమాన్ని ఆరంగావ్ ఫామిలీ క్వార్టర్లలో నడుపుతున్నారు. అక్కడి నుంచి మెహెరాబాద్ కొండపైకి ఆశ్రమాన్ని మారిస్తే బాగుంటుందని బాబా అన్నారు. వాటర్ టాంక్ బిల్డింగులో ఆశ్రమాన్ని నడపవచ్చన్నారు. ఇందులో పెద్ద గదులున్నాయి. వాటికి కొన్ని మార్పులు చేస్తే చాలు అన్నారు. ఈ మార్పులు రేపే చేపట్టండి అన్నారు. ఆ పనిని ఘనీకి అప్పగించారు.

ఆవేళ మాటల సందర్భంలో బాబా భవిష్యవాణి చెప్పారు. అతి త్వరలో ప్రపంచయుద్ధం వస్తుందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా పెద్ద భూమిక





నిర్వహిస్తుందన్నారు. భీకరపోరాటం జరుగుతుంది. గత యుద్ధం కంటే, అతి భయంకరంగా పోరు జరుగుతుంది. అపారనష్టం కలుగుతుంది. రక్తం వరదలై ప్రవహిస్తుంది. శవాలు కుప్పలై పడివుంటాయి. వాటికి అంత్యక్రియలు చేయడానికి కూడా వీలుచిక్కనంత ఘోరంగా వుంటుందా యుద్ధం. అప్పుడు ఆ విపత్కర సమయంలో, నా అవతార వ్యక్తీకరణ జరుగుతుంది అని అన్నారు.

బాబా ఆదేశానుసారం, వాటర్ టాంకికి మార్పులు మొదలుపెట్టారు. టాంకిలో మొత్తం రెండు గదులున్నాయి. తూర్పుగా వొకటి. పడమటిగా మరొకటి. వీటిని చేరాలంటే చాలా యాతన పడాల్సివచ్చేది. నేలకి ఏడు అడుగుల ఎత్తుగా వో కిటికీ వుంది. అక్కడికి నిచ్చెనే దిక్కు. సరే, కష్టపడి నిచ్చెన ఎక్కి కిటికి దగ్గరకి వెళ్ళాక, గదిలోకి అడుగు పెడ్తామనుకొంటారేమో, ఆ ఆశపెట్టుకోకండి.

అది వో చిన్న కిటికి.

తలఎత్తుకుని ఠీవిగా అడుగు పెట్టలేరు.

తలవంచి అనేకంటే నడుంవంచి ప్రాకుతూ లోపలికి వెళ్లాలి. మరి పిల్లలకి ఇది చాలా కష్టం కదా.

అందుకని తూర్పుగదికి వో తలుపు, పడమటిగదికి మరోతలుపు ఏర్పాటు చేశారు. టాంకు గోడలు రాళ్ళతో కట్టారేమే, గోడలో కన్నంచెయ్యాలంటే చాలా శ్రమపడాల్సివచ్చింది. ఇది మండలి వారి వల్ల అయ్యేపనికాదు. కూలీలని పెట్టారు. బాబావారు మూడురోజులు వరుసగా కొండపైకి వచ్చి పని ఎలా చేస్తున్నారో గమనించారు. టాంకికి మార్పులు అయ్యేసరికి పదిరోజులకి పైనే పట్టింది.

జూన్ 21వ తేదీన టెలిగ్రామ్ వచ్చింది. పర్షియా నుంచి బైదులు పంపాడు. ఆశ్రమ స్కూలులో చేర్చటానికని 14 మంది కుర్రాళ్ళని తీసుకువస్తున్నాననీ, దారిలో బందర్ అబ్బాస్ రేవులో ఇరుక్కుపోయాననీ వ్రాశాడు. పిల్లల్ని ఇండియాకి తీసుకువెళ్ళకూడదని ఆ రేవు అధికారులు అంటున్నారు. నాకేమి చేయాలో పాలుపోవటంలేదు. మీరు జోక్యం చేసుకోవాలి, అని బాబాని అర్థించాడు.

బాబా వెంటనే స్పందించారు.

అధికారుల అనుమతికి ప్రయత్నించమని ఆదేశించారు.

క్వెట్టాలో రూసీ ఇరానీ వున్నాడు కదా! అతనికి టెలిగ్రామ్ పంపండి. పిల్లలు వెంటనే వచ్చేలా చూడమనండి అన్నారు.

జూన్ 22న ఢాకే అందరికీ "పెళ్ళి విందు" ఇచ్చాడు. నగర్‌లోని అతని ఇంట

విందుకు బాబావారూ, మండలివారు వెళ్ళారు. వధూవరులని ఆశీర్వదించారు. నగర్ నుంచి వాపసు వస్తుంటే కారుటైరుకి పంచరు పడింది.

పాపం ఆదీ ఏంచేస్తాడు. కారు తెచ్చాడుకానీ, పంచరు పడుతుందని వూహించాడా ఏమన్నాన.

ఆదీ టైరుతో కుస్తీపడుతున్నంత సేపూ బాబా దగ్గరలోని షాహనే మామయ్య ఇంటిలో కూర్చొన్నారు. మెహెరాబాద్‌కి తిరిగి వచ్చాక బాబా వో మాట శెలవిచ్చారు. నాల్గవ భూమికలోని సిద్ధ పురుషులు మహాయోగులు. అటువంటి వారిని దర్శించినా, వారి సంపర్కంలోకి రాగలిగినా ఎంతో చెప్పలేనంత లాభం వుంటుంది. వీరు భగవంతుడికి అతి ఇష్టులు. అతి సన్నిహితులు. మహాయోగుల ఆశీస్సులు వుంటే, అసాధ్యమైనది కూడా సాధ్యం అవుతుంది. అది భగవంతుని కృప, అని బాబా వివరించారు.

మర్నాడు అంటే జూన్ 23న బాబా చిన్చోర్కర్ ఇంటికి వెళ్ళారు. అక్కడ మధ్యాహ్న భోజనం చేశారు. ఆరంగావ్ గుడిలో వేడుకల్ని చూశారు.

ఆశ్రమం స్కులు పిల్లలతో బాబా రోజూ చాలాసేపు గడుపుతున్నారు. హాకీ, క్రికెట్, అత్యా-పత్యా వంటి ఆటల్ని వాళ్ళతో ఆడుతున్నారు. వో రోజు సాయంకాలం, బాబా మండలివారితో కూడా కాసేపు ఆడారు.

మెహెరాశ్రమాన్ని కొండపైకి జూన్ 30వ తేదీన తరలించారు. ఆ వేళ పండుగ అంత హడావుడి పడ్డారందరూ.

భక్తి గీతాలు వినిపించారు. భజన, నామసంకీర్తన చేశారు. పిల్లలకి ఆటల పోటీలు పెట్టారు. అందరికీ బాబా మిఠాయి పంచారు. స్వయంగా తేనీరు ఇచ్చారు.

కొండపైకి వస్తుంటే దారిలో రైలు పట్టాలు దాటాలికదా. అక్కడ వో లెవెల్ క్రాసింగ్ ఏర్పాటు చేయమని, రైల్వే అధికారులకి విజ్ఞప్తి పంపారు.

క్రికెట్టు ఆడుకోడానికి కొండపైనా, టెన్నీసు ఆడుకోడానికి కొండ క్రింద మెహెరాబాద్‌లోను ఏర్పాట్లు చేస్తే బాగుంటుందన్న ఆలోచనా వచ్చింది.

ఆలోచన బాగుందన్నారు అందరూ. కాస్సేపు తర్జన భర్జనలు జరిగాయి. అయితే చర్చలు వో కొలిక్కిరాలేదు.

ఆశ్రమ స్కూలుకి ఇంత వరకూ పేరుపెట్టలేదు. బొంబాయి యూనివర్సిటీ నిబంధనల ప్రకారం స్కూలుకి పేరుండాలి. అందుకని 'హజరత్ బాబాజాన్ స్కూలు', అని బాబా పేరుపెట్టారు. స్కూలులో చదువుతున్న పిల్లలు కొందరిని మెహెరాశ్రమంలో చేర్చుకోలేదు. వాళ్ళు పురుషమండలితో కలిసి వుంటున్నారు.





బావి దగ్గరి 'మకాన్'లో వుంటూ, మెస్ క్వార్టర్లలో నడుస్తున్న స్కూలుకి వీరు వెడుతున్నారు. ఇప్పుడు మెహెరాశ్రమం ఫామిలీ క్వార్టర్లనుంచి కొండపైకి మారిందికదా. అందుకని పాత ఆశ్రమం గదుల్లో ఈ కుర్రాళ్ళని వుండనీమన్నారు. వారి బాగోగులు చూడమని బాబా రావ్ సాహెబ్‌కి చెప్పారు.

మే నెలలో కొండపైకి వచ్చినప్పుడోసారి బాబా వోచిన్న కాబిన్ కడితే బాగుంటుందన్నారు. నీళ్ళ టాంకికి పశ్చిమంగా జాగా చూపించి, ఇక్కడ కాబిన్ కట్టవచ్చున్నారు.

టిన్ రేకులతో కట్టమన్నారు. ఆ కాబిన్ జూన్ 30వ తేదీ నాటికి రెడీ అయింది. ఆ వేళ బాబా అందులోనే పడుకున్నారు. ఇంకొక్క రోజు గడిపి అక్కడ, దిగువ మెహెరాబాద్‌కి వచ్చేశారు.

జోపిడిలోనే మళ్ళీ బస.

పరిష్యా నుంచి స్కూలు పిల్లల్ని తీసుకువస్తున్న బైదులు దారిమధ్యలో నిలబడి పోయిన సంగతి పాఠకులకి గుర్తుందికదా.

బైదులుకష్టాలన్ని గట్టెంకించమని రూసీ ఇరానీని బాబా ఆదేశించిన సంగతి తెలుసుకదా.

క్వేట్టాలో వుంటున్న రూసీ చాలా తంటాలుపడ్డారు. ఎందర్నో కలిశాడు. తన మొర వినిపించాడు. అతగాడి కష్టం ఫలించింది. బైదులు, పిల్లలు ఇండియా రావటానికి అనుమతి లభించింది. వీరంతా జూలై 3వ తేదీ ఆదివారం ఉదయం బాబా సన్నిధి చేరారు.

12 మంది పిల్లలు పార్శీలు అంటే జోరాష్ట్రియన్ మతస్తులు. కాగా ఇద్దరు ముస్లిం పిల్లలు. వీళ్ళు ఎవరికీ పాస్ పోర్టులు లేవు. అందుకనే ఓడ ఎక్కకుండా వాళ్ళని ఆపింది. మరి ఎలా రాగలిగారు? అది బాబా మహిమ. ఈ పిల్లలతో పాటు ఇద్దరు పెద్దవాళ్ళకూడా వచ్చారు.

ఎంతో దూర ప్రయణం చేసి వచ్చారేమో పిల్లలు బాగా అలసిపోయారు. ఐనాసరే బైదులు తన ధోరణిలో వాళ్ళందర్నీ నిలబడమన్నాడు. పొడుగు, పొట్టి చూసి, వైనంగానిలబెట్టాడు. ఎందుకుట? మీ అందరికి ఫోటో తీస్తానన్నాడు. ఫోటో తీస్తున్నంతలో బాబా వచ్చారు. పిల్లల్ని పేరుపేరునా పలకరించారు. తలపై నిమిలారు. ఇక్కడ మెహెరాబాద్‌లో హాయిగా వుండండి అన్నారు.

జూలై తొమ్మిదవ తేదిన వో అనాధ వచ్చాడు. అతనిపేరు అబ్దుల్లా రోక్‌నేద్దిన్ పక్రావన్

17 ఏళ్ళు వుంటాయి. పరిష్యా నుంచి వచ్చాను అని చెప్పాడు.

మెహెరాశ్రమం ప్రకటన చూశాడట. వెంటనే వచ్చేశాడట. బాగా చదువుకోవాలని వుందట. నాకు గురువులన్నా, బాబాలన్నా నమ్మకం లేదు. మేము ఇస్లామ్ మతస్థులం. నాకు ఇస్లామ్ మతమంటే ఎంతోగురి. నా దృష్టిలో మతమంటే ఇస్లామ్ మతమే. ఆధ్యాత్మిక సాధన అంటే నాకు నచ్చదు అని కుండబ్రద్దలు గొట్టినట్లు చాలా నిక్కచ్చిగా చెప్పాడు.

బాబా అతని మాటలు విన్నారు. చిరునవ్వులు చిందించారు. సరే, చదువుకోవాలనుకొంటున్నావు కాబట్టి, మా స్కూల్లో చేర్చుకుంటానన్నారు. ఆ కుర్రాడు సంతోషంతో గెంతులువేసినంత పని చేశాడు. గమ్మత్తుగా కొద్ది రోజుల్లో అతని దృక్పథంలో మార్పువచ్చింది. చాంధసభావం పోయింది.

మెహెరాబాద్‌కి కొత్తగా మరొకరు వచ్చారు. ఇక్కడ స్థిర పడ్డాడు. అతని పేరు షెరియార్ రషీద్. మెహెరాబన్‌పూర్, పరిష్యా నివాసి. బైదుల్‌ని పరిష్యాలో కలిశాడు.

బాబా గురించి విన్నాడు. బాబాని దర్శించి తరించాలన్న కోరిక పుట్టింది. కానీ ప్రయాణం ఖర్చులికి సరిపడా డబ్బులు లేవు. ఏం చేయాలో పాలు పోలేదు. వెంటనే అప్పు చేశాడు. అంతే ఇండియాకి వచ్చాడు. ఇక్కడే వుండు. భగవన్నామ జపం చేయి, అని బాబా చెప్పారు. మౌనం పాటించమన్నారు. అతగాడు సరేనన్నాడు. ఎగువ మెహెరాబాద్ గేటు దగ్గర వాచ్‌మన్‌గా అతన్ని బాబా నియమించారు. షెరియార్ ఆనందానికి పట్టు పగ్గాలులేవు ఆవేళ.

జూలై నాలుగవ తేదీన బాబా తన భవిష్యత్ కార్యక్రమాన్ని వివరించారు. ఆర్నెల్ల పాటు వుపవాసం వుంటాను. కేవలం మంచినీళ్ళు తప్ప మరేమీ ముట్టను. ఇలా ఎందుకు దీక్ష పడ్తున్నాను అంటే, నేను త్వరలో మాట్లాడబోతున్నానుకదా అందుకని.

ఈ సంగతి మీరు గుర్తుంచుకోండి. నేను ఆర్నెల్ల పాటు బయట కనపడకుండా గదిలో వుండిపోతాను. మరి ఆ ఆర్నెల్ల పాటు ఆశ్రమంలో పనులన్నీ ఎప్పటిలా నిర్విఘ్నంగా జరగాలి. ఇందుకుగాను అవసరమైన ఏర్పాట్లని నేను దీక్ష పట్టేముందుగానే చేయాలి. నా ఉపవాస వ్రతం వల్ల ఇక్కడ మెహెరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం మునుపెన్నడూ లేనంతగా ఏర్పడుతుంది. ఈ సంగతి మీకు తెలియదుగానీ ఋషులకి సిద్ధ పురుషులకీ తెలుసు, అని చెప్పారు.

బాబా ఈ మాటలన్న కాసేపటికి వో సాధువు వచ్చాడు. పెద్ద వయస్సులేదు. కుర్రాడు అనవచ్చు. సైఖేడ్ నుంచి వచ్చాడు. పొడువాటి గిరజాల జుట్టు. ఏదో కలల ప్రపంచంలో వున్నాడా? అనిపించే కళ్ళు – చూసే వాళ్ళకి గౌరవ భావం కల్గించాయి.





ధునివాలా బాబా పంపాడట అతడ్ని మెహెరాబాద్‌కి. ధునివాలానా అతగాడు ఎవరు? ఆధ్యాత్మిక మార్గంలో బాగా ముందుకు వెళ్ళిన వ్యక్తి ఆయన. మరి అటువంటివాని మాట పెడ చెవిని పెట్టగలరా?

ఇక్కడికి వచ్చేముందు పునాలో బాబాజాన్‌నూ, ఖేడ్గాంలో నారాయణ మహరాజ్‌ని దర్శించి తరించాడట.

ఇక్కడి నుంచి సాకోరీ వెళ్ళి ఉపాసినీ దర్శనం చేస్తాడుట.

ఆ కుర్ర సాధువుకి, బాబా తన ఫోటోలు, లాకెట్లు ఇచ్చారు. మహా ప్రసాదం, అంటూ కళ్ళకద్దుకొన్నాడు.

ధునివాలా బాబాని ఎందుకు వదిలిపెట్టావయ్యా అని మండలి వారడిగారు. అతను ఏమన్నాడు, అంటే నన్ను ధునివాలా బాబాగారే నన్ను తీర్థ యాత్రలకి వెళ్ళమన్నారన్నాడు. వెతుకుతూ వెళ్ళు. సముద్రంలో కలుస్తున్న నదులు కనిపిస్తాయి అని చెప్పారన్నాడు.

ఫలానా నదికి వెళ్ళాలని ఎలా తెలుస్తుందని మండలివారొకరు అడిగారు. ధునివాలా బాబా గుర్తులు ఏమన్నా చెప్పారా అని ప్రశ్నించారు.

కుర్రసాధువు తల అడ్డంగా వూపాడు. ఫలానా వైపు వెళ్ళు, ఫలానా ఫలానా వ్యక్తుల్ని కలవమని చెప్పలేదన్నాడు. నా అంతరాత్మ నాకు మార్గదర్శి అని చెప్పాడు.

కాస్సేపు మెహెరాబాద్‌లో గడిపి, కుర్రసాధువు సాకోరీకి ప్రయాణమయ్యాడు. బాబా రమ్జూని స్టేషన్ వరకు తోడు పంపారు. టికెట్టు కొని రైలు ఎక్కించమని రమ్జూకి చెప్పారు.

స్టేషన్‌లో రైలుకోసం కాసేపు ఎదురుచూస్తూ కూర్చున్నారు. అప్పుడతను వో మాట అన్నాడు. "రమ్జూ జాగ్రత్త, నువ్వు నది వొడ్డున కూర్చొన్నావు. అక్కడే కదలకుండా కూర్చో. వరద ఎప్పుడు వస్తుందో చెప్పలేము కదా. ఈ నదిలో నీరు పొంగి ప్రవహిస్తుంది. అంటూ ఆగిపోయాడు.

ఏమయిందని రమ్జూ కంగారు పడుతుంటే, ఆ సాధువు రైలు కిటికీపై తలపెట్టి కళ్ళు మూసుకొన్నాడు. అలా కాసేపు వున్నాడు. తలపై కెత్తగానే కళ్ళు మెరుస్తూ కనిపించాయి. మొహంలో కొత్త కాంతులు దర్శనమిచ్చాయి. ఇప్పుడు ఏమయిందో తెలుసా? బాబా ఉపాసనీకి సందేశం పంపారు. నేను సాకోరి వస్తున్నానని చెప్పారు అన్నాడు.

ఈ సంఘటన బాబాకి రమ్జూ చెప్పాడు. ఎప్పటిలానే బాబా చిరునవ్వుచిందించారు. ఈ సాధువు చూడడానికి కుర్రాడేకాని, అసలు సిసలైన సాధకుడు. సరైన మార్గంలోనే వున్నాడు. అందుకనే అందరికి కనబడనివి చూడగలుగుతున్నారు, అని వివరించారు.

మూడు రోజులకల్లా ఆ సాధువు మెహెరాబాద్‌కి వాపసువచ్చాడు. మహరాజ్ నన్ను ఇక్కడికి వెనక్కి వెళ్ళమన్నరన్నాడు.

బాబాకి ఆ సంగతి తెలియకపోతేకదా, "నువ్వు బాబాజాన్ దగ్గరికి వెళ్ళి అక్కడ మూడురోజులు ఆ తల్లి సేవచేయి. మౌనం పాటించు. మూడురోజుల తర్వాత మళ్ళీ ఇక్కడికి రావాలి", అని బాబా చెప్పారు. అతను వెంటనే పూనాకి బయలుదేరాడు.

నాల్గవ తేదీన ఖైఖుస్రూ మాసా, సోనామాసా బొంబాయికి వాపసు వెళ్ళారు. త్వరలో వెనక్కివస్తామన్నారు. ఆ మర్నాడు అంటే ఐదవ తేదీన షాహనే కుటుంబం ఫ్యామిలీ క్వార్టర్స్‌లోకి మళ్ళీ మారారు. గురువారం మధ్యాహ్నం ఎప్పటిలా మా యింటిలో టీకి అందరూ రావాలి అన్నాడు. బాబాతో సహా అందరూ సరేనన్నారు. శంఖరనాథ్‌ని బాబా మెహెరాశ్రమంలో పని చేయమన్నారు.

బుర్జోర్ సర్కరీ (అదే మన దొంగ)ని స్కూల్లో పనిచూడమన్నారు.

అప్పట్లో కలకత్తాలో మతకలహాలు చెలరేగుతున్నాయి. ఎంతో మంది చనిపోయారు. రక్తం వరదలై ప్రవహిస్తోంది.

మతకలహాలకి అర్థంలేదని బాబా అన్నారు. హిందువులు, ముస్లింల తలలు పగలు గొట్టడం, ముస్లింలు హిందువుల తల నరకడం, గాయపరచడం మూర్ఖత్వం తప్ప మరొకటి కాదు.

ఒక్క మాటలో చెప్పాలంటే, అదొక పిచ్చి. మా మతం గొప్పదంటూ, ఇతరుల మతాన్ని తూర్పారపట్టడం మూర్ఖత్వంకాక మరేమిటి?

ఇతర మతస్తుల మనస్సు నొప్పించమని చెప్పే ఏ మతమయినా ఎందుకూ కొరపోదు.

హిందువులని ముస్లింలుగా మారుస్తున్నారు. మహమ్మదీయ మతస్థులని హిందువులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మతమార్పిడిలకి అర్థం లేదు. అదొక వెర్రి వెంగళ్ళపులపని. మత మార్పిడీల వల్ల ఏమొస్తుంది. ఒక మతం జనాభా పెరిగిందే అనుకోండి. అందువల్ల వొరిగింది ఏముంది. జనాభా పెరుగుదలతో పాటు ఆ మతం విలువ పెరిగిందా? ఆ మతం గొప్పతనం పెరిగిందా? ఏమయింది కనుక మా మతమే గొప్పదనే వేలంవెర్రి వల్ల వొరిగేది ఏమీ లేదు.

ఇంతకీ ఈ మతకలహాలకి కారణం ఏమిటి?

ఎక్కడ చూసినా ఏదో ఆరాటం, తపన ఎందుకు కనిపిస్తున్నాయి?

ఎందుకంటే ఉరుము వురిమినట్లు, మేఘాలు ఘర్జించినట్లు మెరుపులు మెరిసినట్లు ఒక్క సారిగా ఆధ్యాత్మికశక్తి కలబడపోతోంది.





కాల చక్రభ్రమణంలో చాలా ఏళ్ళకోసారి ఆధ్యాత్మిక శక్తి ఆవిర్భవిస్తుంటుంది. ఆ ఆధ్యాత్మిక శక్తి మహత్తులో కలహాలమయమయి, అందరితో సఖ్యత పెరుగుతుంది. అలజడి, అరాటం పోయి మనస్సు ప్రశాంతంగా వుంటుంది. ఈ పరిస్థితిని సుఖవిరోచనం వచ్చేముందు పడే బాధతో పోల్చవచ్చు, కడుపు నొప్పితో మీరు గిలగలలాడిపోరు! సుఖవిరోచనమయ్యాక హమ్మయ్య అని వూపిరి పీల్చుకోరూ. అలాగన్నమాట.

నేడు మనం చూస్తున్న అలజడులు, అరాచకాలు, వచ్చేశాంతికి సంకేతాలు. ఇస్లాం, హిందు మతం, జొరాస్ట్రియన్ మతం నాలో మూర్తీభవించాయి. ఇలా యాధృచ్ఛికంగా జరగలేదు. ఇందుకు ఓ విశిష్టతవుంది" అని బాబా పేర్కొన్నారు.

జూలై 10వ తేదీన గులాబ్ సింగ్‌కి కోపంవచ్చింది. కుతకుతా వుడికిపోయాడు. భోజనం చేయనని భీష్మించాడు. బాబా గులాబ్‌సింగ్‌ని బాధపడవద్దని హితవు చెప్పారు. ఎవరైన నిన్ను వేధిస్తే మనస్సులోనే కుమిలిపోకు. తిండిమానేయకు. ఎప్పటిలా భోజనం చేయి. మంచినీళ్ళు త్రాగు. రామకృష్ణ పరమహంస పేరు విన్నావు కదా. ఆ సద్గురువుని వో పెద్దమనిషి కాలుతోతన్నాడు. రామకృష్ణులవారు చలించ లేదు. సరికదా, ఆ ఆగంతకుడి పాదాలు కడిగారు. అలా వుండాలి ఎవరైనా. డబ్బుల ప్రలోభంలో ఏమాత్రం పడకు.

కాసేపు వీచే తుఫాను గాలికి బలహీనమైన చెట్టు వూగిసలాడి పోతుంది. పడిపోతుంది వొకోసారి. అలా మాత్రం కాకు! జాగ్రత్త" అని హితవు పలికారు. **(సశేషం)**

## ముటుకూరు సెంటర్



గుంటూరు జిల్లా - ముటుకూరు చాలా చిన్న గ్రామం ఈ గ్రామంలో సుమారు 5 సెంట్లు స్థలంలో అవతార్ మెహెర్‌బాబా సెంటర్ నిర్మాణం చేపట్టి- దాదాపు పూర్తి చేశారు. నిర్మాణ వ్యయం అధికమవడంతో మరో రు.11 లక్షల అవసరమవుతాయని అంచనా. బాబా ప్రేమికులు తగిన సహాయం ఈ సెంటర్ నిర్మాణంలో అందజేయవలెనని నిర్మాణ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న శ్రీ యాగంటి సుబ్బయ్య (9290016376) కోరారు. అవతార్ మెహెర్‌బాబా సెంటర్, ముటుకూరు పేరున రిజిష్టరు (253/30.08.2008) చేయించినామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు యాగంటి సుబ్బయ్య, ముటుకూరు, దుర్గిమండలం గుంటూరు జిల్లా సంప్రదించగలరు.

# జూబ్లీ సహవాస్

జూబ్లీ సహవాస్ వినూత్నంగా జరిగింది.

అక్టోబరు 12, ఆదివారం, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్సు సెంటర్‌లో, నోరి మెహెర్‌చంద్ నేతృత్వంలో నిర్వహించిన ఒకరోజు సహవాస్ ఆద్యంతం ఆనందదాయకంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్య అతిథులుగా మెహెరాబాద్ నుంచి మెహెర్‌బాబా సోదరుని కుమారుడు దారా ఇరానీ, ఆయన భార్య అమృత్ (శతృఘ్నకుమార్, డెహ్రాడూన్- కుమార్తె)తో పాటు పాశ్చాత్య బాబా ప్రేమికులు శ్రీ టెడ్, వార్డ్ పార్క్స హజరయ్యారు.

దారా ఇరానీ, అమృత్‌ల వివాహం అవతార్ మెహెర్‌బాబానే స్వయంగా మెహెరాజాద్‌లో జరిపించారు. అంతేకాదు, అవతారుడు జరిపిన ఆఖరి వివాహం వీరిద్దరిదే!!

వీరిద్దరి తల్లితండ్రులూ మెహెర్‌బాబాను సాక్షాత్తూ భగవంతునిగా నమ్మి, తమ సర్వస్వం అవతారునికి అర్పించడమేకాకుండా, బాబా ఇచ్ఛకి, ఆయన ఆదేశాల ప్రకారం నడుచుకున్న ధన్యులు.

వారి సంతానంగా- దారా- అమృత్‌లు యిద్దరూ తమ చిన్నతనం నుండీ బాబా సమక్షంలోనే పెరిగి పెద్దవారయ్యారు.

బాబా వారితో ఎన్నో ఆటలు ఆడారు.

మంచీ-చెడూ  చెప్పారు.

వారి జీవితాలు అనునిత్యం అవతారుని చుట్టూతానే పరిభ్రమించింది.

అలాంటివారు జూబ్లీ సహవాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని అవతారునితో వారి అనుభవాలు- అనుభూతుల గురించి ప్రసంగిస్తే- కొన్ని నిర్ధిష్ట గంటల సమయం సరిపోతుందా!!

వారి జ్ఞాపకాల దొంతరలకి అక్షర రూపం కల్పిస్తే- గొప్ప గ్రంథమవుతుందనడంలో సందేహం లేదు.

నోరి మెహెర్‌చంద్ ఈ దంపతులిద్దర్నీ తొలిసారిగా భాగ్యనగరానికి ఆహ్వానించి జంటనగర బాబా ప్రేమికులకు విశేష అవకాశాన్ని  కల్పించాడు.





అక్టోబరు 11న కోఠి సెంటర్‌లో, అక్టోబరు 12న జూబ్లీ సెంటర్‌లో ధారా- అమృత్‌లు విడివిడిగా బాబాతో గల వారి జ్ఞాపకాలను ఎన్నింటినో చెప్పారు.

సహజంగా ప్రతివారికీ తమ వాళ్ళు అనుకున్న వాళ్ళకి తమకు తెల్సినవి ఎన్నో చెప్పాలని వుంటుంది. తీరా ఆ అవకాశం వచ్చేసరికి నాలిక మడతపడుతుంది. మనస్సు ఎటో వెళ్తుంది.

కానీ దారా- అమృత్‌లు అలాకాదు.

వారు చెప్పదల్చుకున్న విషయాలను కాగితంపై రాసుకుని వరుసక్రమంలో చదువుతున్నారనేటట్లు, నాటకీయంగా, ఎలాంటి తొందరపాటు లేకుండా, ఇంగ్లీషులో చక్కగా మాట్లాడారు.

## జూబ్లీ సహవాస్

సహవాస్ 9 గంటలకు ప్రారంభించారు. మెహెర్‌చంద్ నోరి, గోపి బృందం,శ్రీమతి సుశీల, శైలజ- తదితరులు తమ బృందగానాలు వినిపించారు. చిన్నారి పిల్లలు 'మెహెర్‌నిధి' ఆరంగేట్రంగా అవతారునిపై చక్కని హావభావాలతో నృత్యం చేశింది. 'ఆశ్చర్య'- పాటలు పాడింది. నోరి నాగరాజ మెహెర్ (4) ఆంగ్ల స్వీయరచనా గానం అందర్నీ అలరించింది. శ్రీమతి సుబ్బలక్ష్మి, టెడ్, వార్డ్ పాక్స్, జగన్నాధం, వెంకట్రావ్.కె., బి.రామక్రిష్ణయ్యల ప్రసంగాలతో పాటు, నవజీవనం - మనోనాష్ అంశాలపై చిన్న నాటిక ప్రదర్శన చాలా బాగుంది. దారా- అమృత్ దంపతులు  రమారమిన 4 గంటల పాటు అవతారునితో తమ జ్ఞాపకాలు హృద్యంగా వివరించారు.

వారు చెప్పే విషయాలు- ఆలకిస్తున్న శ్రోతలకు నేరుగా అర్థమయ్యేలా మాట్లాడారు.

ఇదొక గొప్ప కమ్యూనికేషన్ స్కిల్.

ఇది కూడా అవతారుడు వారికిచ్చిన గొప్ప బహుమతి అనొచ్చు.

మెహెరాబాద్‌లో బాబా సమాధి దగ్గర తరచు కన్పించే దారా- అమృత్‌లు తెలుగు వారికి చాలా మందికి సుపరిచితులే!!

సమాధికి ఎదురుగా పలుసేవల్లో పాల్గొంటూ అమృత్, అలాగే బాబా గది దగ్గర అరుగుపై ఒద్దిగ్గా కూర్చునే దారా ఇరానీల మనస్సులో ఇన్ని మాటలున్నాయని ఎవరూ ఊహించక పోవడం సహజమే!!

బాబాతో వారి జ్ఞాపకాల గురించి వీరు చెప్పిన అనేక విషయాలు లెక్కలకు మించేవున్నాయి.

అందులో మచ్చుగా ఒక్కటి ఈ సంచికలో ప్రస్తావిస్తూ- మరిన్ని విషయాలు రాబోయే నెలలలో వీలునుబట్టి ప్రచురించే ప్రయత్నం చేద్దాం!!

ఈ విషయాలు అమృత్ ఇలా చెప్పారు. ఇకపై ఆమె మాటల్లోనే.. ....

**"నా చిన్నతనంలో జరిగిన విషయమిది.**

అది 1954 లేదా1955 ప్రాంతం.

మేం మా అమ్మా నాన్నలతో (శత్రఘ్నకుమార్) డెహ్రాడూన్‌లో ఉన్నాం. నా జ్ఞాపకం ఏమంటే- బాబా దగ్గర్నుంచి ఓ టెలిగ్రాం వచ్చింది. రుషీకేష్‌లో ఉన్న ఒక మస్తుని- బాబా ఉంటున్న పూనే- సతారా ప్రాంతానికి తీసుకురమ్మనమని బాబా ఆ టెలిగ్రాంలో ఆదేశించారు. ఐతే, ఆ మస్తుని వెంట తీసుకెళ్ళే వాళ్ళకు ఎలాంటి బరువు- బాధ్యతలు ఉండరాదన్నది బాబావారి ప్రధాన ఆదేశం.

ఈ నియమం స్థానిక బాబా ప్రేమికులందరికీ అడ్డువచ్చింది.

అందరూ తలా ఒకపనిలో నిమగ్నమయివున్నారు. ఇటు ప్రైవేటో లేదా ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల్లో ఉన్నారు. అందరూ క్షణం తీరిక లేనివాళ్ళే.

ఈ పరిస్థితి గమనించిన మా నాన్నగారి తల్లి, మా నాయనమ్మ- నాకంటూ ఏపనీ లేదు. తీరగ్గా వున్నాను కదా! నాకు అనుమతి ఇస్తే- ఆ మస్తుని నేను బాబా దగ్గరకి తీసుకెళ్తానని అంది.

ఇదీ బాగానే వుందని- మా నాన్న ఈ విషయాన్ని బాబాకు తెలియజేశారు.

బాబా వెంటనే, భేషుగ్గా వుంది ఈ ప్రతిపాదన అని జవాబిచ్చారు.

మా నాయనమ్మనే సరైన వ్యక్తి అనీ బాబా సెలవిచ్చారు.

ఆ తర్వాత నానమ్మ, మా నాన్న యిద్దరూ రుషీకేష్ కెళ్ళి- ఆ మస్తువున్న ప్రాంతానికి వెళ్ళారు. ఇక్కడ బాబా ఆదేశం యింకొకటి వుంది.

అదేమంటే- ఆ మస్తుని మెహెర్‌బాబా దగ్గరకు తీసుకెళ్తున్నారని, ఇది బాబా సూచనల ప్రకారం అలా చేస్తున్నామని అసలు చెప్పరాదన్నారు.

కేవలం ఆ మస్తుని తమ వెంట తీసుకెళ్తున్నామని మాత్రమే చెప్పాలన్నారు.

ఇది తలకు మించిన భారం. ఐనా, ప్రయత్నపూర్వకంగా మస్తు దగ్గరకెళ్ళారు. ఆ మస్తుని మా నాయనమ్మ తన చిన్ననాటి నుంచి చూసినట్లు- గుర్తుపట్టింది. వారు వెళ్ళే సమయానికి ఆ మస్తు 'శివనామం' జపిస్తున్నాడు. శివధ్యానంలో వున్నాడు. ఆ నామ ఉచ్చారణ కూడా మా నాయనమ్మకి తెలుసునని మాతో చెప్పింది.





బాబా ఆదేశాల ప్రకారం వారి రాకపోకల గురించి ఏం చెప్పకుండా, ఆ మస్తు ఎదురుగా నిల్చుని, ప్రణామంచేసి, "పదండి- టైం అయింది- వెళ్దాం"- అని మాత్రం మా నాయనమ్మ ఆ మస్తుతో అనగానే- ఆ మస్తు మా నాయన- నానమ్మలను అనుసరించి, డెహ్రాడూన్‌లోని మా యింటికి వచ్చాడు.

ఆ మస్తు పేరు 'నంగాబాబా". చేతిలో కమండలంతో- పూర్తిగా నగ్నంగా వుంటాడు. ఒంటిపై నూలుపోగు వుండదు. నేను ఫస్ట్‌టైం మా యింటికి వచ్చినప్పుడు ఆ మస్తుని చూసినా, వయస్సులో చిన్నదాన్నైనా నాకు భయం ఏమీ వేయలేదు. ఆతను నగ్నంగా వున్నాడనీ అనిపించలేదు. చంటిపిల్లవానిగా అగుపించాడు.

బాబా వున్న చోటకి రైల్లో తీసుకెళ్ళడానికి తగిన రిజర్వేషన్లు- యితరత్రా ఏర్పాట్లుకు రెండు-మూడ్రోజుల టైం పట్టింది. ఆ సమయంలో నంగాబాబా మా యింట్లోనే వున్నారు. రైల్లో బెర్తులు రిజర్వేషన్ దొరికాక మానాయనమ్మ- మస్తుని తోలుకుని రైలెక్కింది.

మస్తు వయస్సు- మా నాయనమ్మ వయస్సు దాదాపుగా 60 ఏళ్ళు నిండినట్లే కనపడేలా వున్నారు. తోటి ప్రయాణీకులు వీర్దిరూ భార్యాభర్తలనుకున్నారు.

నంగా బాబా మస్తు దిగంబరంగా ఉన్నాడు కదా!! ఆయన్ని అడ్డుగా పెట్టుకుని మా నాయనమ్మ యాచనగా- డబ్బు సంపాదిస్తోందనుకున్నారు తోటి ప్రయాణీకులు.

కొందరైతే చూడలేకున్నాం. ఏదైనా బట్టలు అడ్డంగా పెట్టమని గొడవ చేశారు.

ఇలా ఒకరు కాదు- చెప్పిన వాళ్ళు చెప్పకుండా- వచ్చే పోయే స్టేషన్లు- దిగుతూ - ఎక్కుతూ- వున్న ప్రయాణికులందరి నోట ఇదే మాట. వారందరి ఆలోచన యిదే!!

మౌనంగా - ఎలాంటి వాద ప్రతివాదలను చేయకుండా గమ్యం చేరిన మా నాయనమ్మకు తిరిగి మరో సంకటం ఎదురైంది.

అదేమంటే, రైల్వే స్టేషన్‌లో దిగగానే వీరిని తీసుకెళ్ళడానికై - బాబా మండలి సభ్యుడు పాడ్రీని కారు ఇచ్చి పంపుతున్నానని ఆతను వచ్చే దాకా రైల్వేస్టేషన్‌లో దిగిన చోటనే ఉండమని ముందుగానే బాబా కబురు పంపారు.

కానీ రైలు ఆగ్గానే నంగాబాబా పరుగు పరుగున స్టేషన్ బయటకు వచ్చేశాడు. వడివడిగా నడుచుకుంటూ- దార్లన్నీ తెల్సినట్లు పరుగులుతీయడం మొదలెట్టాడు. మా నాయనమ్మకు దిక్కుతోచక ఆయన వెనక్కాతలే నడుచుకుని,వెళ్ళడం మినహా మరో మార్గం లేకపోయింది.

గమ్మత్తు ఏమంటే ఆ నగరంలో ఓ నాల్గుదారుల కూడలిలో ఆగినప్పుడు అవతార్ మెహెర్‌బాబా కేంద్రంగా - ఒక సైన్‌బోర్డు కన్పించింది. దాంతో వారు నేరుగా బాబా

దగ్గరకు వెళ్ళారు. నంగాబాబా మస్తు, బాబా సమక్షంలో ఎంతో ఆనందంగా కన్పించాడు. బాబా మస్తు సాంగత్యం చేశారు. మా నాయనమ్మ చేపట్టిన పని పూర్తయినట్లయింది.

తీరిగ్గా ఊపిరి తీసుకుంది. బాబా ఆమెకు ఆ నగరంలో చూడచక్కని సందర్శనీయ పర్యాటక ఆకర్షణలు చూపించారు. బాబా అనుమతితో ఆమె తృప్తిగా డెహ్రాడూన్ తిరిగి వచ్చింది. ఇక్కడే ఒక్క విషయం గమనించాలి!! అలా తిరిగి వచ్చిన మా నాయనమ్మకు కొన్నాళ్ళకు కళ్ళు మసకబారాయి.

వైద్యులు గ్లూకోమియా అన్నారు. ఆపరేషన్ చేయించినా చూపు రావడం దుర్లభమన్నారు.

బాబాకీ విషయం తెలియజేస్తే, చమత్కారంగా ఏమని జవాబిచ్చారో తెలుసాండి!!

**"నన్ను చూచిన నీ రెండు కళ్ళకు యింకా చూపు అవసరమా అన్నారు".**

ఆ మేరకు తిరిగి కంటి శస్త్ర చికిత్స తనకువద్దని- కడదాకా అంధత్వంలోనే ఆమె గడిపింది. ఆ రోజుల్లో ఆమె బాగోగులు చూసుకునే బాధ్యత మా నాన్న నా కప్పగించారు.

బాబా ఆ మాదిరిగా నాకు మా నాయనమ్మతో ముందుగా తగిన శిక్షణ యిప్పించారు. **నా పెళ్ళి అయ్యాక నా భర్త దారాకు కూడా కళ్ళు కనపడవు కదా!** ఈ విషయం మీకూ తెలుసనుకుంటాను, అని ఆమె చెప్పడం ముగించారు.

**విజ్ఞప్తి** : మెహెరాబాద్‌లో మీ బస ఏర్పాటుకై ముందుగా తగిన సమాచారం Avatar Meher Baba Trust, Kingway, Box No.4, AHMEDNAGAR, Maharashtra అందించండి. e-mail: jaibaba@ambppct.org. Fax:0241-2548096. ట్రస్టు వారు పంపిన కన్‌ఫర్‌మేషన్ లెటర్ మీతో తీసుకెళ్ళడం ఉభయకుశలోపరి.రాత్రి10 గంటలనుండి ఉదయం 6 గం॥ దాకా మెహెరాబాద్ హాస్టల్సులో ప్రవేశ అనుమతి నిషిద్ధం.

## మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మెగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డుపై రాసి బి. క్రిష్ణయ్య, ప్లాట్ నెం. 71, వాహినినగర్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, Ph: (R) : 27897163, cell: 9908210580. e-mail: krishna-budde@yahoo.co.in పంపవల్సింది. మెగా డైరీ సమాచారమంతా లభిస్తే దాన్ని అచ్చువేసి ఉచితంగా అందరికీ అందజేస్తానని క్రిష్ణయ్య అన్నారు. అన్నింటికీ ఆలస్యం కూడదు సుమీ!!





మెహెర్ ప్రవచనాలు

# ప్రేమ కానుకలు

*- వంకాయల అచ్యుతరావ్, నరసరావుపేట*

భగవంతుడు మానవునికి ఇచ్చే కానుక ప్రేమ.

గురువు మానవునికి ఇచ్చే కానుక విధేయత.

మానవుడు గురువుకి ఇవ్వగల కానుక సర్వార్పణ. ప్రేమికుడు ప్రియతముని ఇచ్ఛను అపేక్షిస్తాడు. విధేయుడైన వాడు ప్రియతముని ఇచ్ఛను నెరవేరుస్తాడు. సర్వార్పణమైన వానికి ప్రియతముని ఇచ్ఛ తప్ప మరింకేదీ తెలియదు. ప్రియతమునితో ఐక్యాన్ని అపేక్షిస్తుంది ప్రేమ. ప్రియతముని సౌఖ్యాన్ని అపేక్షిస్తుంది విధేయత. సర్వార్పణ దేనిని అపేక్షించదు. ప్రేమించేవాడు ప్రియతముని ప్రేమికుడు. విధేయుడైన వాడు ప్రియతముని ప్రియతముడు. సర్వార్పణమైన వానికి ప్రియతముడు మినహా వేరే అస్థిత్వమే ఉండదు.

ప్రేమ కంటే గొప్పది విధేయత. విధేయత కంటే గొప్పది సర్వార్పణ. ఈ మూడు కూడా ఉత్పన్నమయ్యేది, నిరంతరం ఉండే దివ్య ప్రేమసాగరంలోనే.

భగవంతుని చేరుకోడానికి, లేదా ముక్తిని పొందడానికి అనుసరించే ముఖ్యమైన మార్గాలలో భక్తిమార్గమొకటి. సాధారణంగా అందరూ ఈ మార్గాన్నే అనుసరిస్తుంటారు. అత్యున్నత ఆశయాలతో కూడిన తీవ్రమైన భక్తి, దివ్యప్రేమ, సాధకున్ని గమ్యం చేర్చుతుంది. సందేహంలేదు కాని, వివిధ మతాలవారు ఆచరిస్తున్న అర్థంలేని ఆచారాలు, కర్మకాండలు నిష్ప్రయోజనము. అవి సాధకుడ్ని గమ్యస్థానం చేర్చలేవు సరికదా, కర్మ బంధాన్ని పెంచుతాయి. భక్తియోగంలో మూడు దశలున్నాయి. ప్రారంభదశ- ఆచారాలు, కర్మకాండలతో కూడుకున్నది. రెండవదశ- సాధకుడు ఎల్లపుడు భగవంతుని స్మరిస్తూ వుంటాడు. మనస్సు భగవంతునిపైనే కేంద్రీకరించి వుంటుంది. మూడవ దశ- సాధకుడు భగవత్ ప్రేమికుడుగా మారిపోతాడు. అతనికి భగవంతుడు తప్ప మరేమి అవసరంలేదు. దివ్య ప్రేమ కోసం తహతహలాడిపోతాడు. భగవంతుని గూర్చి తీవ్రమైన జిజ్ఞాస ఏర్పడుతుంది. ఈ దివ్య ప్రేమికులకు భగవంతుడే ప్రేమ. మస్తులు ఈ కోవకు చెందినవారే. గోపి కృష్ణుల ప్రేమ ఈ కోవకు చెందినదే. దివ్య ప్రేమ తనను తాను తెలుసుకొని భగవంతునిలో ఐక్యమవడానికి దోహద పడుతుంది. దివ్య ప్రేమ ఎపుడూ త్యాగంతో కూడుకుంది. నేనెపుడు నీలో ఐక్యమవుతానో అంతా నీయిష్టమే అని ప్రేమికుడు వాపోతాడు. కొన్ని వేలమందిలో ఒకడు భగవంతుని ప్రేమిస్తాడు. కొన్ని వేలమంది ప్రేమికులలో ఒకరు భగవంతుని కనుగొని భగవంతునిలో ఐక్యమవుతారని మెహెర్‌బాబా ఒక సందర్భంలో ఇచ్చిన ప్రవచనాలలో భగవంతుడు- ప్రేమ గురించి స్పష్టంగా చెప్పారు.



# కరుణ బాంధవ

- చౌదరి శ్రీ ముక్కపాటి.

కందము "బాబా"! నాహృదిమందిర
"బాబా"! ప్రార్థనలను మునుంబాయకచేతున్
"బాబా"! కరుణాసింధువు
"బాబా"! గావునను కరుణ బాంధవ "బాబా"! ॥1॥

తాత్పర్యము "బాబా"! నా హృదయమందిరమే నీ నివాసము.
"బాబా"! నీ ప్రార్థనలను మునుముందుగనే విడువక జేయుదును.
"బాబా"! దయా సముద్రుడవు! నీవు నా కరుణా
బాంధవుడవు. నా పై నీ జూపుల కరుణా జల్లులను
కురిపించగరావా! నను ఎల్లవేళల కాపాడుము "బాబా"!

కందము "నీ" నామము భవహరణము
"నీ" నామము పరమపథము, నినదము జేతున్!
"నీ" నామమమృత బాండవ
"నీ" నామమునా తలంపు నిత్యము "బాబా"! ॥2॥

తాత్పర్యము "బాబా"! నీ నామము నా సంసార బంధములను
హరించును. "నీ" నామము నను స్వర్గధామము జేర్చును.
ఆస్వర్గధామము లో కూడ నేను "నీ" నామమును ధ్వనింప
జేతును. 'నీ' నామము నా అమృత ఘటము అనునిత్యము
"నీ" నామామృతమును గ్రోలెదను. నామదిలో
అనునిత్యము 'నీ' నామ తలంపే గద! "బాబా"!
నను గ్రావగరావా! (రావలయునని పాటవము) ॥2॥





# దివ్య దర్శనం పొందిన అమ్మాజి



రిటైర్డ్ రైల్వే ఉన్నతాధికారి, శ్రీ ఎం.వి.వి. సుబ్బారావు గారి భార్య, శ్రీమతి మేడిశెట్టి అమ్మాజి (65) (విజయవాడ) 2008 ఆగస్టు 23న శ్రీ కృష్ణ జయంతి పండుగరోజున, అవతారుని నామ స్మరణతో ప్రియతమ బాబాను చేరారు.

శ్రీ సుబ్బారావు దంపతులు బాబాసేవలో సుమారు 32 సంవత్సరాలుగా గడుపుతున్నారని స్థానిక బాబా ప్రేమికులు శ్రీ మాదిరాజు సీతారామ స్వామి, విజయవాడ, ఒక లేఖలో తెలిపారు.

శ్రీమతి అమ్మాజి ఆరోగ్యం ఉంటూనే, అవతారుని నామస్మరణ నిత్యం చేసుకుంటూ గడుపుతూ, ఆమె తుదిశ్వాస వదిలేందుకు ఒకటి రెండ్రోజుల ముందు ఆమె "అవతారుని దివ్య దర్శనం" పొందినట్లుగా శ్రీ సుబ్బారావు తెలిపారు. ఆమె తన దగ్గరగా ఉన్నవాళ్ళని **గట్టిగా - రండి - చూడండి - బాబా వచ్చారు. తన వద్దకు రమ్మని పిలుస్తున్నారని"** ఆమె రెండు సందార్భాల్లో చెప్పారని శ్రీ సుబ్బారావు అన్నారు.

తెల్లారితే తుదిశ్వాస విడుస్తారనగా సంసార బంధనాలు - చిక్కుముడులుతో గల సన్నని దారపు పోగులుగా ఆమె చూస్తున్నాని అన్నారు. తనను కూడా చూడమని ఆమె అంటుంటే కలవరింతలులే- అని అనుకున్నాని- భార్యపట్లగల అనురాగంతో శ్రీ సుబ్బారావు తెలిపారు.

తుదిక్షణాల్లో అవతారుని దివ్య దర్శనం పొందిన అమ్మాజి ధన్యురాలు.

ఈ సందర్భంగా సెప్టెంబర్ 6న తమ స్వగృహంలో మెహెర్ ప్రేమిక సహవాస్ నిర్వహించారు. శ్రీ మల్లిక్ బృందం (కాకినాడ) భజనలు, శ్రీమతి సుబ్బలక్ష్మి - విజయవాడ, తదితరులు అవతారుని దివ్యత్వంపై ప్రసంగించారు.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841,** శ్రీ కె.యస్. ఓం **ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

# జీవిత సభ్యత్వం

## 2008 సెప్టెంబర్-అక్టోబర్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 00.09.2008 | ఎన్.లింగం | రు. 40.00 |
| 2. | 00.09.2008 | రంగా వీరేశం, మంచిర్యాల్ | రు. 500.00 |
| 3. | 00.09.2008 | పి.సంజీవి, విశాఖపట్నం | రు. 500.00 |
| 3. | 00.09.2008 | బి. నంద కిషోర్, హైదరాబాద్ | రు. 500.00 |
| 4. | 00.09.2008 | కె. విశ్వేశ్వర్ శర్మ, మంచిర్యాల్ | రు. 500.00 |
| 5. | 00.09.2008 | ఎ. లక్ష్మణ్ రావ్, మంచిర్యాల్ | రు. 500.00 |
| 6 | 00.10.2008 | వి.ఎస్.రావ్, ఇబ్రహింపట్నం | రు. 1000.00 |
| 7 | 00.10.2008 | మెహెరస్థాన్ ధర్మశాల సొసైటీ, కొవ్వూరు | రు. 1000.00 |
| 8 | 00.10.2008 | వి. మారుతి బాయి, విశాఖపట్నం | రు. 1000.00 |
| 9 | 00.10.2008 | క్రిష్ణ యాదవ్, హైదరాబాద్ | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 6,540.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

## మా అడ్రస్

**ఎడిటర్, మెహెర్‌బాబా, యాప్రాల్, ప్లాట్ నెం.32,**
**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087,**
**ఫోన్: 99595-53218.**





# Subcription Due

ఈ దఫా పత్రిక కవరుపై అతికించే అడ్రస్సు స్లిప్‌పై బాగా కన్పించేలాగా, ఎర్రని అక్షరాలతో- **Subcription Due** అని ప్రత్యేకంగా రాసి పంపాము. సుమారు రెండు-మూడు సంవత్సరాలు పైబడే వీరి బకాయిలు వున్నాయి. ఇలాంటి వారి సంఖ్య సుమారు 200 దాకా వుంది. రాబోయే రెండు నెలలో జనవరి 30 లోగా, ఈ బకాయి ఎన్నాళ్ళనుండి- ఎంత వున్నా - కనీసం ఒక సంవత్సరం వార్షిక సభ్యత్వం రూపేణా రూ.100/- యం.ఓ. ద్వారా పంపవల్సిందిగా మనవి. లేనిఎడల మేం పత్రిక పోస్టు చేయడం పట్ల ఆసక్తి లేనివారిగా పరిగణించి, 2008 ఫిబ్రవరి సంచిక నుండి పోస్టు నిలుపుదల చేయాలని నిర్ణయించడమైనది. ఏమైనాసరే పత్రిక పంపడం కొనసాగించమని కోరిన వారికి తప్పక ఆ విజ్ఞప్తిని మన్నించగలమనని మనవి. పత్రిక పట్ల ఆసక్తి గల బాబా ప్రేమికులకు సభ్యత్వం నగదు అప్రధానమనీ గమనించగలరు.

### జీవిత సభ్యత్వం మొదటి దఫా

రూ. 500/- మాత్రం చెల్లించిన బాబా ప్రేమికులు సుమారు 100 మంది దాకా ఉన్నారు. వారందరికీ ప్రేమతో మనవి ఏమంటే వారి రెండవ విడత జీవిత సభ్యత్వం రూ.500/- 2009 జనవరి 31 చెల్లించి పత్రిక పురోభివృద్ధికి సహకరించవల్సిందిగా విజ్ఞప్తి.

**గత సంచికలో జీవిత సభ్యుల వివరాలన్నింటిని ప్రత్యేక అనుబంధంగా ప్రచురించడమైంది. సభ్యుల నుండి నేటి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.**

మా వద్ద అడ్రస్సు లేని వారి జాబితాను అనుసరించి, శ్రీమతి బాల సీతాదేవి- చల్లపల్లి శ్రీ బాలకోటేశ్వరావు గారి చల్లపల్లి అడ్రస్సు పంపినారు. వారికి జైబాబా.

కాగా, జీవిత సభ్యుల జాబితాను మరింత క్షుణ్ణంగా పరిశీలించి, ఏదేని లోటుపాట్లు వుంటే తక్షణం మాకు తెలియజేయవల్సిందిగా కోరుతున్నాం. మా అడ్రస్సు- ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.

### అనకాపల్లి సెంటర్

19.10.2008న ఆదివారం, విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి మెహెర్‌బాబా సెంటర్ 20వ వార్షికోత్సవం జరుపుటకు నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్యవక్తగా శ్రీ పనసన్న, మండపేట విచ్చేస్తున్నట్లు శ్రీ గంగుపాం నాగేశ్వరరావ్, శ్రీ బి.ఎన్.సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.